RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY


తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 21 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి బుధవారం 25-02-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## రూ.12,236 కోట్లతో
## రైల్, మెట్రో, ఎయిర్ పోర్ట్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 :** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నూతన పీఎంఓ బిల్డింగ్ సేవా తీర్థ్‌లో మంగళవారంనాడు మంత్రివర్గం సమావేశమైంది. కేరళ పేరు మార్పుతో సహా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సమావేశానంతరం ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. కేరళ పేరును కేరళంగా మార్చే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, పేరు మార్పు బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదానికి పంపుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తరువాత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని చెప్పారు.

**మరిన్ని కీలక నిర్ణయాలు**

రూ.12,236 కోట్ల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాలు, విధానపరమైన నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో రైల్వేలు, అర్బన్ ట్రాన్‌పోర్ట్, ఏవియేషన్, మౌలికసదుపాయాల కల్పన వంటివి ఉన్నాయి. విద్యుత్ రంగం సంస్కరణలపై కూడా విధాన పరమైన నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.5.236 కోట్ల అంచనా వ్యయంతో గోండియా-జబల్‌పూర్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.2,668 కోట్ల పెట్టుబడితో పునరాఖ్-కియుల్

తరువాయి 2లో..

## వైకాపా హయాంలో
# కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

- 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం
- రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ
- ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే కల్తీ జరిగిందని చెప్పా
- అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు
- కల్తీపై దేవుడే తనతో విషయాలు వెల్లడించేలా చేశారు
- మహాపాపం' పేరిట లడ్డూ కల్తీ పై అసెంబ్లీలో బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**అమరావతి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్):** వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్దారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పిం

తరువాయి 2లో..

# కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్ష పడాల్సిందే

- ఆనాటి బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు
- రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని రుజువయ్యింది
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్):** కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి. జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది. అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి. తితిదే పాత బోర్డును జగన్ ఎందుకు వెనకేసు కొస్తున్నారు? అంటే ఆయనకూ భాగం ఉన్నట్టే కదా?' అని పవన్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగిం చలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్దాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పుచేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు. తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసు కొస్తున్నారని ప్రశ్నించారు.

తరువాయి 2లో..

## గ్రూప్-1 వ్యవహారంలో
# ఏపీ సీఎస్‌పై హైకోర్టు ఆగ్రహం



**అమరావతి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ఏపీపీఎస్సీ గ్రూప్-1 వ్యవ హారంలో సీఎస్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయనందుకు మండి పడింది. గ్రూప్ 1 పరీక్షల వాల్యు యేషన్‌కు సంబంధించిన కేసుపై మంగళవారం విచారణ చేప ట్టిన సందర్భంగా సీఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. గత విచారణలో గ్రూప్ 1 పరీక్షలకు సంబంధించిన అవకతవకలపై ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారణ కొన సాగించాలని, ఎవరైతే ఆ నోటిఫికేషన్‌లో అర్హత సాధించి ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారో వారందరినీ ప్రాధాన్యత లేని పోస్టులకు పంపాలని సీఎస్‌ని ఆదేశించింది. ఇప్పటివరకు సీఎస్ ఆ ఆదేశాలు పాటించక పోవడంపై ప్రశ్నించింది. ఈ అంశంపై సుమోటోగా ధిక్కరణ కేసు ఎందుకు నమోదు చేయకూడదో చెప్పాలని అడిగింది. రేపు ఉదయం 10.30 గంటలకు కోర్టుకు హాజరు కావాలని సీఎస్ ఆదేశించింది.



## మంత్రి నారా లోకేశ్ పనితీరుపై హైకోర్టు ప్రశంస

వార్త.. 2 లో

# ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు

### ఏపీ హోంమంత్రి అనిత



**అమరావతి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్):** కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చకు అనిత సమాధానం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి

తరువాయి 2లో..

# పేదల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి

- సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలి
- కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం,, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ప్రజల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (బ్యాంకర్ల సమావేశం) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతికి కోసం చేస్తున్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ అన్నారు. విద్యా రుణాలు, ఎం ఎస్ ఎం ఈ, లకు, పి ఎం స్వానిధి పథకాలకు , ఇన్వెస్ట్మెంట్ క్రెడిట్ కింద విరివిగా రుణాలు అందించాలని బ్యాంకర్లకు సూచించారు. పీఎంఈజీపి రుణాలు అందించడంలో అన్ని బ్యాంకులు లక్ష్యాలు సాధించాలన్నారు. టిట్కో గృహాలకు పెండింగ్ ఉన్న రుణాలను త్వరితగతిన

తరువాయి 2లో..

## దేశాన్ని అమ్మేశారు..
# మళ్లీ రాహుల్ నోట అదే మాట



**భోపాల్, ఫిబ్రవరి 24 :** భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి

తరువాయి 2లో..

## ' కేరళం' గా మారిన కేరళ రాష్ట్రం పేరు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 :** కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేబినెట్ ఆమోదించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం తెలిపారు. ఏప్రిల్-మే నెలలో కేరళ ఎన్నికలు జరగడానికి ముందు ఈ పరిణామం చోటు చేసుకుంది. 2024, జూన్ 24న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా రాష్ట్రాన్ని కేరళంగా పేరు మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి తీర్మానాన్ని సమీక్షించిన హోంశాఖ కొన్ని

తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

# రూ.12,236 కోట్లతో

## రైల్, మెట్రో, ఎయిర్ పోర్ట్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

మధ్య 3,4వ రైల్ లైన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ.1,168 కోట్ల అంచనా వ్యయంతో గమారియా–చాందిల్ మధ్య 3,4వ రైల్వే లైన్ నిర్మాణానికి, రూ.1,667 కోట్లతో శ్రీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌కు సమ్మతి తెలిపింది. రూ.1,067 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్టు ఫేజ్–2బి విస్తరణకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పరమైన నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.5.236 కోట్ల అంచనా వ్యయంతో గోండియా–జబల్‌పూర్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.2,668 కోట్ల పెట్టుబడితో పునరాఖ్–కియుల్ మధ్య 3,4వ రైల్ లైన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ.1,168 కోట్ల అంచనా వ్యయంతో గమారియా–చాందిల్ మధ్య 3,4వ రైల్వే లైన్ నిర్మాణానికి, రూ.1,667 కోట్లతో శ్రీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌కు సమ్మతి తెలిపింది. రూ.1,067 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్టు ఫేజ్–2బి విస్తరణకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్ష పడాల్సిందే

'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు

డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామి వారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## మంత్రి నారా లోకేశ్ పనితీరుపై హైకోర్టు ప్రశంస

**అమరావతి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ఏపీ మంత్రి నారా లోకేశ్ పని తీరును హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల టీచర్ల జీతం పెంచుతామన్న ప్రకటనను అభినందించింది. పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి ప్రకటన చేశారని వ్యాఖ్యానించింది. ప్రజా సమస్యలపై మంత్రి లోకేశ్ వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారని తెలిపింది. హాస్టల్ విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై వెంటనే స్పందించారని కితాబిచ్చింది. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారంటూ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

## ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు

చారు. గత ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు (గాశీశ్రీఊఅఘ్రీశ్రీ అవఘం ూూా).'రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ఫైల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

## దేశాన్ని అమ్మేశారు.. మళ్లీ రాహుల్ నోట అదే మాట

తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు.'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణే గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించకుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్ధాలు చెప్పారు.

# వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

**తరువాయి... :** చాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 – 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. అఈ÷ఖీఎ ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు.జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు.

రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ఎ÷–లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు చైర్మన్ పీఏ చిన్నఅప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు.

ఇవన్నీ నాటి టీటీడీ చైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోపణలు వచ్చాయని గుర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.నాటి టీటీడీ చైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు. కల్తీ నెయ్యి తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు వివరించారు.

## 'వాచ్ అవుట్ ఫర్ అజ్' తో

# ఆశయం యొక్క కథను చెబుతున్న సోనాట

**ఈ కొత్త బ్రాండ్ ఫిల్మ్ తమ సొంత విజయ గాథలను సృష్టిస్తున్న నూతన పారిశ్రామికవేత్తల సాహసోపేతమైన కలలు, వేగం మరియు ఆత్మవిశ్వాసాన్ని ఒడిసిపడుతుంది.**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** హీరోలను వారు ఎక్కడి నుండి వచ్చారో కాదు, వారు ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారనే దాని ద్వారా నిర్వచిస్తారు. లక్ష్యం, వేగం మరియు ఆత్మవిశ్వాసంతో నడిచే తరాన్ని సోనాట యొక్క కొత్త బ్రాండ్ ఫిల్మ్, వాచ్ అవుట్ ఫర్ అజ్ వేడుక జరుపుకుంటుంది. వాచ్ అవుట్ ఫర్ అజ్ అనేది యువ భారతదేశం యొక్క లయకు అనుగుణంగా కదిలే బ్రాండ్గా సోనాట యొక్క తదుపరి అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ చిత్రం ధ్రువీకరణ లేదా అనుమతి కోసం వేచి ఉండటానికి నిరాకరించే మనస్తత్వాన్ని ఒడిసిపడుతుంది. ఇది ఉద్దేశ్యంతో ముందుకు సాగే , తమ సొంత నిబంధనల ప్రకారం తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకునే, మరియు ప్రశంసలతో కాకుండా వ్యక్తిగత మైలురాళ్లతో పురోగతిని కొలిచే ఒక తరాన్ని ప్రతిబింబిస్తుంది. ఆ గడియారం నిర్ణయాలు తీసుకునే మరియు మార్పులు జరిగే క్షణాలలో తోడుగా ఉండే ఒక స్థిరమైన సహచరునిగా మారుతుంది. ఈ ప్రచారంలో అత్యంత కీలకంగా ముగ్గురు లక్ష్య సాధకుల ప్రయాణాలను అనుసరించే ఒక శక్తివంతమైన చిత్రం ఉంది, ప్రతి ఒక్కరూ తమ స్వంత కలలు, పోరాటాలు మరియు మైలురాళ్లను అన్వేషిస్తుంటారు. రాప్–శైలి కథనంతో రూపొందించబడిన ఈ చిత్రం నిజాయితీ మరియు లయను తెరపైకి తెస్తుంది, యువ భారతదేశ నాడిని ప్రతిబింబిస్తుంది. టైటాన్ కంపెనీలో అనలాగ్ వాచీల చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రంజని కృష్ణస్వామి మాట్లాడుతూ, " గత సంవత్సర కాలంగా, గొప్పవారిగా కీర్తించబడాలనే కోరిక, ఆత్మవిశ్వాసం, సంప్రదాయాలను సవాలు చేయడానికి వెనుకాడని కొత్త తరం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉండటానికి సోనాటా సంస్థ నిలకడగా అభివృద్ధి చెందుతోంది. విలువ–ఆధారిత ఫ్యాషన్ వాచ్ బ్రాండ్గా, మా వ్యూహం ఔచిత్యం, అవకాశాలు, ఆకాంక్షపై ఆధారపడి ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న సాధకుల సాంస్కృతిక ప్రేరణలను ప్రతిబింబించడమే కాకుండా వారి ప్రయాణాలకు వీలు కల్పించే బ్రాండ్ను నిర్మించడం, భారతదేశపు వినియోగదారుల తదుపరి దశ వృద్ధికి సోనాటాను విశ్వసనీయమైన, సమకాలీన ఎంపికగా ఉంచడం పై మేము దృష్టి సారించాము " అని అన్నారు. ఈ చిత్రం ఇప్పుడు ర్ట్రిజూం://ఎశీబ్‌బ.ఎవ/ఖ్‌ట–ఔఎ–3ఎషు వద్ద అందుబాటులో ఉంది


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నం. eT-WAT-South-06-2026, తేది: 18.02.2026

**పని పేరు :** వాల్తేరు డివిజన్ యొక్క సీనియర్ డివిజనల్ ఇంజనీర్ / సౌత్ / వాల్తేరు అధికార పరిధి క్రింద వివిధ యార్డులలో పాయింట్ మరియు క్రాసింగ్‌ల రికండిషనింగ్

**పని సుమారు వ్యయం :** రూ.1,37,73,064.46, బయానా: రూ.2,18,900.00, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు

**టెండరు ముగింపు తేది మరియు సమయం:** 12.03.2026న 1500 గం.కు.

సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును. పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ www.ireps.gov.in లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 10 (పది) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg.)/వాల్తేరు

PR-1162/Q/25-26



**పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్** POONAWALLA FINCORP

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.2401, 24వ అంతస్తు, అల్టిమస్, డా॥ జి యం బోసలే మార్గ్, వర్లీ, ముంబాయి – 400018 (మహారాష్ట్ర) నమోదిత కార్యాలయము: 201 మరియు 202, 2వ అంతస్తు, ఎపి81, కోరేగావ్ పార్క్ అనెక్స్, మండ్వా, పూణె – 411036 (మహారాష్ట్ర)

**డిమాండ్ నోటీసు సర్ఫేసి చట్టం 2002, సెక్షన్ 13(2) క్రింద**

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ–రుణగ్రహీతలు అయిన మీరు, గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ "MFL" అని పిలవబడి ఇప్పుడు పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ "PFL" నుండి మీ స్థిరాస్తిని/ఆస్తులను తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తుల సౌకర్యం పై రుణాలు పొందారు. మీరు మీ రుణం తిరిగి చెల్లించడంలో విఫలం అయినందున, మీ రుణం(లు) నిరర్ధక ఆస్థిగా వర్గీకరించబడింది, సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తి పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ వడ్డీ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద బకాయిల రికవరీ కోసం, చివరిగా తెలిసిన చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీస్, బట్వాడా కాకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ )రూల్స్, 2002లోని రూల్ 3(1) ప్రకారం చదవబడిన చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసులోని విషయాలు ఇక్కడ ప్రచురించబడుతున్నాయి. మరియు ఇది మీకు ప్రత్యామ్నాయ సేవగా కూడా పరిగణించబడుతుంది.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన డిమాండ్ నోటీసు క్రింద క్లెయిమ్ చేయబడిన రుణగ్రహీత, సహ–రుణగ్రహీత, సెక్యూరిటీలు, బకాయిల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్రమ సంఖ్య | రుణగ్రహీతలు, సహ–రుణగ్రహీతల పేరు మరియు రుణ మొత్తం | సెక్యూర్డ్ ఆస్థి వివరాలు | డిమాండ్ నోటీస్ తేది | బాకీ మొత్తం రూ. లలో |
|---|---|---|---|---|
| 01 | **రుణగ్రహీతలు / సహ–రుణగ్రహీతలు:** ఓం నమశ్శివాయ జిరాక్స్ కుచర్లపాటి హారతి కుచర్లపాటి చిట్టిబాబు **రుణ మొత్తం:** రూ. 1,83,73,577/- (రూపాయలు ఒక కోటి ఎనభై మూడు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల డెబ్బై ఏడు మాత్రమే) **రుణ ఖాతా నం.:** LAP0054100000008890879 | **ఆస్తి షెడ్యూల్:** అల్లిపురం వార్డు, శ్రీనగర్ ప్రాంతం, విశాఖపట్నంలో ఉన్న టౌన్ సర్వే నం. 688/A/1, టి.పి. నం. 20/54 పరిధిలో, ప్లాట్ నం. 87 తూర్పు వైపున ఉన్న, మొత్తం 203 చ.గజాల విస్తీర్ణం గల భూమిపై నిర్మించబడిన, డోర్ నం. 48-5-40 గల తాకట్టు ఇల్లు. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగి, ప్రతి అంతస్తు ప్లింత్ ఏరియా 1350 చదరపు అడుగులు ఉన్నది. **సరిహద్దులు:** ఉత్తరం: గంగయ్యమ్మ కుటుంబానికి చెందిన ఆస్తి, దక్షిణం: కాలువకు ఆనుకుని ఉన్న దారి తూర్పు: గంగయ్యమ్మ కుటుంబానికి చెందిన ఆస్తి పడమర: సీతారాములు మరియు అప్పలస్వామి వారికి చెందిన ఆస్తి | 18-02-2026 | రూ. 1,83,40,756/- (రూపాయలు ఒక కోటి ఎనభై మూడు లక్షల నలభై వేల ఏడు వందల యాభై ఆరు మాత్రమే) మరియు వడ్డీ 18.02.2026 వరకు చెల్లించాలి మరియు మీరు సంవత్సరానికి @ 10.00% భవిష్యత్తు వడ్డీతో పాటు చెల్లించాలి. |

కాబట్టి మీరు రుణగ్రహీత మరియు సహ–రుణగ్రహీతలు పైన పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాన్ని ఇక్కడ పేర్కొన్న విధంగా అదనపు వడ్డీతో సహా ఈ డిమాండ్ నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజుల లోపుగా పూర్తిగా చెల్లించాలి, లేనియెడల క్రింద సంతకం చేసిన వ్యక్తి, పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమలు చేయడానికి చట్టం క్రింద చర్య తీసుకోబడుతుంది. దయచేసి గమనించండి, చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మీరు ఈ లోగా, పైన పేర్కొన్న సెక్యూరిటీలను అమ్మకం కాని, లీజు కాని లేదా ఇతరత్రా ద్వారా మా అనుమతి లేకుండా బదిలీ చేయరాదు.

ప్రదేశము : విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)
తేది : 25.02.2026

అధీకృత అధికారి
పూనావాలా ఫిన్ కార్ప్ లిమిటెడ్ తరవున


## ' కేరళం' గా మారిన కేరళ రాష్ట్రం పేరు

సాంకేతక మార్పులను సూచించినందున కేరళ అసెంబ్లీ రెండవసారి తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం దక్షిణాది రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని డిమాండ్ చేస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ప్రవేశపెడుతూ..మలయాళంలో రాష్ట్రాన్ని కేరళం అని పిలుస్తారని, స్వాతంత్ర్య పోరాట సమయం నుండి మలయాళం మాట్లాడే కమ్యూనిటీల కోసం ఐక్య కేరళను ఏర్పాటుచేయాలనే డిమాండ్ బలంగా వినిపించిందని అన్నారు

# పేదల ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి



సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయాలని అన్నారు. మార్చి 8న జరిగే మహిళా దినోత్సవం నాటికి ఎంఎవ యూనిట్ల కు రుణాలు మంజూరు చేసి గ్రౌండ్ చేయడానికి కృషి చేయాలని బ్యాంకర్లు ,ఇండస్ట్రీస్ అధికారులకు సూచించారు. యు సి డి, డి ఆర్ డి ఏ అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి ఎస్ హెచ్ జి మహిళలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి రుణాల మంజూరులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు.

**సైబర్ మోసాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, ఖాతాదారులు మోసాలకు గురికాకుండా అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెద్ద మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరిగే సమయంలో బ్యాంకులు సున్నితంగా పరిశీలన చేయాలన్నారు. సైబర్ మోసాలు గురైన వారికి అండగా నిలవాలని అన్నారు.ముందుగా గత సమావేశంలో జరిగిన అంశాలను,వాటి ఫలితాలను విశ్లేషించారు.లీడ్ బ్యాంకు మేనేజర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ 74 వేల 317 కోట్లతో జిల్లా రుణ ప్రణాళిక లక్ష్యం కాగ 81 వేల కోట్లు రుణాలు అందించి లక్ష్యాన్ని అధిగమించి 110శాతం లక్ష్యం సాధించామన్నారు. .ఈ సమావేశంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు నాబార్డ్ మేనేజర్ సమంత కుమార్, ఆర్.బి.ఐ ఎల్ డి ఓ నవీన్ కుమార్ పిడి డిఆర్డిఏ లక్ష్మీపతి పిడి యు సిడి సరోజినీ ,జిఎం ఇండస్ట్రీస్ ఆదిశేషు ,జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి మత్స్య శాఖ జెడి లక్ష్మణరావు పలు బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.


Truhome FINANCE

**ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

**ప్రధాన కార్యాలయము:** లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051, Tel : 1800 102 4345. **వెబ్‌సైట్ :** http://www.truhomefinance.in

**రిజిష్టర్డ్ ఆఫీస్ :** శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోప్ రోడ్డు, అల్వార్‌పేట, తేనాంపేట చెన్నై-600018.

**అపెండిక్స్- IV-A [రూల్ 8(6)కు ఉన్న ప్రొవిజన్ చూడండి] స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు నోటీస్**

**సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు నియమం 8(6) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 (పేర్కొన్న నియమాలు) అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు ఈ-వేలం విక్రయ నోటీస్.** సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకముగా రుణగ్రహీతలకు/తనఖాదారులకు మరియు హామిదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద వివరించబడిన ఆస్తులు ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్‌ఫైనాన్స్ లిమిటెడ్) వారికి తనఖా పెట్టబడినవి/చార్జ్ చేబడినవి. ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి గారు సదరు ఆస్తులను భౌతికంగా స్వాధీనపరుచుకొన్నారు. కావున వాటిని "ఉన్నవి ఉన్నట్లు", "ఎలా ఉంటే అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నా గాని" అనే పద్ధతిలో ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు పట్టికలో పేర్కొన్న సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు హామిదారులు నుండి బాకీ ఉన్న సొమ్మును రికవరీ చేసుకొనుటకు తేది **30-03-2026** న ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గం॥ మధ్య ఈ-వేలం ద్వారా అమ్మకం చేస్తున్నారు. కావున రుణగ్రహీతలు మరియు హామిదారులుకు తెలియచేయునది ఏమనగా, బాకీ ఉన్న సొమ్ము స్థిర ఆస్తుల యొక్క క్లుప్త వివరణ మరియు ఆస్తులపై ఉన్న భారాలు, స్వాధీన విధానము, రిజర్వ్‌ధర మరియు ధరావతు సొమ్ము, వేలం జరిపే తేది మరియు సమయము ఈ క్రింద ఇవ్వబడినవి.

| రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామిదారులు/ తనఖాదారుల పేర్లు | డిమాండ్ నోటీసు తేది మరియు రికవరీ మొత్తం | రిజర్వు ధర(రూ.) & బిడ్ ఇంక్రిమెంట్ | వేలం తేది & సమయం | సంప్రదించవలసిన వ్యక్తి (ఎఆ మరియు డిస్పోజల్ టీమ్) |
|---|---|---|---|---|
| 1. శ్రీ విశ్వనాథం సనపాల S/o శ్రీ మల్లేశ్వరరావు 2. శ్రీ సనపాల ఆమని W/o శ్రీ విశ్వనాథం సనపాల ఇరువురి నివాసం: 9-5-53/6, ఫ్లాట్ నం.102, ఎస్సార్ ఎన్‌క్లేవ్, శివాజిపాలెం, ఎల్‌బి కాలనీ , విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఇండియా 530017 లోన్ ఖాతా నంబర్ SHLHVIZG0000662 & TTUHVIZG0001270 **స్వాధీనత తేది & విధానం** 31 జనవరి 2025 భౌతిక స్వాధీనత **ఇతర తాకట్టు వివరాలు** తెలియదు | డిమాండ్ నోటీసు తేదీ - 11-06-2025 రూ. 3097545/- (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల నలభై ఐదు మాత్రమే) & రూ. 1014149/- (రూపాయలు పది లక్షల పద్నాలుగు వేల ఒక్క వంద నలభై తొమ్మిది మాత్రమే) 30-06-2025 నాటికి లోన్ ఖాతా నంబర్ SHLHVIZG0000662 & TTUHVIZG0001270 | రూ. 31,00,000/- (ముప్పై ఒక్క లక్షలు మాత్రమే) **బిడ్ ఇంక్రిమెంట్** రూ. 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే) మరియు ఇతర అనేకములు **ధరావతు సొమ్ము, ఐమ (ఇయమ్‌డి) (రూ.)** రూ. 3,10,000/- (మూడు లక్షల పది వేలు మాత్రమే) ఇయమ్‌డి సమర్పించుటకు చివరి తేది 28 మార్చి, 2026 సమయం ఉ॥ 10 నుండి సా॥ 05.00 వరకు | 30 మార్చి 2026 వేలం సమయం: ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం. | శ్రీ సతీష్ & అంజిబాబు మొబైల్:9849225412 & 9966365296 ఆస్థిని పరిశీలించుకొనుటకు తేది: 27-మార్చి-2026 |

**ఆస్థి వివరాలు**

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెందుర్తి గ్రామంలోని సర్వే నంబర్లు 247/1పార్ట్, 2పార్ట్, 3పార్ట్ మరియు 4పార్ట్ ద్వారా కవర్ చేయబడిన పట్టా నంబర్ 47 కలిగిన "ప్రశాంతినగర్ ప్రాంతంలో ఉన్న 850 చదరపు గజాలు లేదా 710 710 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న మొత్తం ఖాళీ స్థలం. ఇది పెందుర్తి గ్రామం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విశాఖపట్నం జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పెందుర్తి, విశాఖపట్నం జిల్లా లో కలదు. మరియు సరిహద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 247/5పి.6లో ఖాళీ స్థలం, పడమర: ప్లాట్ నంబర్లు 13 & 14 మరియు ఇతరుల ఖాళీ స్థలం ఉత్తరం. ప్లాట్ నంబర్ 168 యొక్క ఖాళీ స్థలం. కొలతలు. తూర్పు భాగం : 95.0" అడుగులు 28.95 మీటర్లు, దక్షిణ భాగం: 90.0 అడుగులు లేదా 27 43 మీటర్లు, పశ్చిమ భాగం 75.0 అడుగులు లేదా 22.86 మీటర్లు, ఉత్తర భాగం: 90.0 అడుగులు లేదా 27.43 మీటర్లు
దీనిలో 37.60 చదరపు గజాల లేదా 31435 మీటర్లు విభజించబడని మరియు పేర్కొనబడని వాటా, ఇందులో మొత్తం 850 చదరపు గజాల విస్తీర్ణం, రెసిడెన్షియల్ ఫ్లాట్ నంబర్ 403 నాల్గవ అంతస్తుతో కలిపి 1070 చ.అ.ల విస్తీర్ణం కలిగి ఉంది. (800 చదరపు అడుగులు కార్పెట్ ఏరియా, 920 చ.అ.ల ప్లింత్ ఏరియా150 చదరపు అడుగులు, సాధారణ ప్రాంతాలు మరియు బాల్కనీలు సహా) మరియు 80 చదరపు అడుగులు. "స్వానందా భవన్" అని పిలువబడే గ్రూప్ హౌస్‌లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ ఈ డీడ్ కారణంగా ఉంది మరియు దీని సరిహద్దులు: తూర్పు ఓపెన్ సెట్‌బ్యాక్ స్థలం, దక్షిణం: ఓపెన్ సెట్‌బ్యాక్ స్థలం, పడమర: మెట్లు & కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ డక్ట్ స్థలం

1) అమ్మకం సవిరమైన షరతులు మరియు నియమ నిబంధనల కొరకు, దయచేసి ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లింక్ **https://www.truhomefinance.in/e-auction/** మరియు ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ను చూడండి.
2) పాల్గొనదలచిన బిడ్డర్లు తమ ధరావతు సొమ్ము RTGS/NEFT ద్వారా ఇక్కడ ఇచ్చిన ఎకౌంట్ వివరాల ప్రకారము చెల్లించవలెను. **బ్యాంక్ పేరు :** యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, **శాఖ:** బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి., **బ్యాంకు ఎకౌంట్ నెం.** కరెంట్ ఖాతా నెం. **911020045677633**, IFSC code : UTIB0000230

స్థలం : విశాఖపట్నం
తేది : 25-02-2026

సం/- అధీకృత అధికారి - ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయట పడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి–పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కొర్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

## దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం బీసీ సెల్ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు కొణతాల శ్రీనివాస్ నియామకం

### అభినందించిన దక్షిణ నియోజక వర్గ తెలుగుదేశం సమన్వయకర్త సీతంరాజు సుధాకర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్) :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగు దేశం బీసీ సెల్ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు కొణతాల శ్రీనివాస్ నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం దక్షిణ నియోజక వర్గ తెలుగుదేశం సమన్వయకర్త, ఎన్టీఆర్ ఆరోగ్య సేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ కొణతాల శ్రీనివాస్ ను అభినందించారు.ఈ సందర్భంగా సీతం రాజు సుధాకర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో సీనియర్ నాయకుడు కొణతాల శ్రీనివాస్ కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న కొణతాల సారధ్యంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలం పుంజుకుంటుందని సీతంరాజు తెలిపారు.కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి,సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతతో సేవలందిస్తానని తెలిపారు. అంకితభావంతో వెనుకబడిన తరగతులకు సేవలందిస్తానని తెలిపారు. నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి వ్యూహాత్మకంగా బీసీలను సిద్ధంచేస్తానని కొణతాల శ్రీనివాస్ తెలిపారు.పార్టీ అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువనేత లోకేష్ ల సారధ్యంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం అభివృద్ధి ని ప్రతి ఒక్కరికీ అందేలా కృషిచేస్తానని కొణతాల తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు,స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చా రామిరెడ్డి,నియోజకవర్గ టీడీపీ నేతలు కేదారి లక్ష్మి,నూకరాజు, సత్యనారాయణ, సూర్య నారాయణ పిల్ల నూకరాజు తదితరులు పాల్గొని కొణతాల శ్రీనివాస్ ను అభినందించారు.

## గంట్యాడలో అంగన్‌వాడీ టీచర్ల ధర్నా

### - ఉద్యోగ భద్రత, జీతాల పెంపు డిమాండ్



**గంట్యాడ, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** గంట్యాడ మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు మంగళవారం భారీగా ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విధానాలు, ఉద్యోగ భద్రతపై పెరుగుతున్న అనిశ్చితి, తక్కువ వేతనాలతో ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడానికి జ×ఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా కార్మికులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు గౌరవ వేతనం పెంచాలి,పదవీ విరమణ తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలి, సూపర్వైజర్ ప్రమోషన్ వ్యవస్థను పారదర్శకంగా అమలు చేయాలి,కేంద్ర ప్రభుత్వ విధానాల్లో జరుగుతున్న కాంట్రాక్టు విధానం, ప్రైవేటీకరణ చర్యలను రద్దు చేయాలని కోరారు.ధర్నా స్థలంలో పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ సిబ్బంది కూర్చుని నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ, అంగన్‌వాడీ సిబ్బంది దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తున్నప్పటికీ, వారికి తగిన గుర్తింపు, జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తర్వాత మండల అభివృద్ధి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి, ప్రతినిధి బృందం ద్వారా డిమాండ్ల జాబితాను అధికారులకు అందజేశారు.

## శ్రీ సంపత్ వినాయక సహిత శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 22వ వార్షికోత్సవం

**భీమునిపట్నం ఫిబ్రవరి 24 నేటి మనదేశమ్** :తగరపువలస స్థానిక తగరపువలస మెయిన్ రోడ్డు లో గల శ్రీ సంపత్ వినాయక సహిత శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం 22వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం జరుగు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని సాయినాధుని తీర్థ ప్రసాదాలు స్వీకరించ గలరని ఆలయ కమిటీ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 4గంటల నుండి 5గంటల వరకు నగర" సంకీర్తన"5గంటల నుండి 6.30వరకు "కాగడా హారతి"అనంతరం మూలవిరాట్ బాబా వారికి పాలాభిషేకం, వస్త్రధారణ, అలంకరణ సేవ భక్తుల గోత్ర మాలతో అష్టోత్తర శత నామావళి పూజలు నిర్వ హిస్తారు.మధ్యాహ్నం 12గంటల మధ్యహన్నా హారతి (మరియు ప్రసాద వితరణ,)"అన్న సమారాధన"కార్యక్రమం,కావున యావన్మంది భక్తులు పూజా కార్యక్రమాలలో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని శ్రీ సాయినాధుని కృపా కటాక్షములు పొందే తరించ ప్రార్థన పూజా కార్యక్రమాలు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు వైదిక స్మార్త ఆగమ పండితులు



బ్రహ్మశ్రీ రామాలయం కామేశ్వరి ప్రసాద్ శర్మ చే జరుగును ఈ కార్యా క్రమములన్నీ శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం మరియు శ్రీ రామ మందిరముల ఆలయ నిర్వహణ కమిటీ చే నిర్వహించనున్నారు

## బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీల జీతాలను పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలను ప్రారంభించారు. సిఐటియు విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం. కుమార్ మంగళం దీక్షలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించటం జరిగిందన్నారు.ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం అంగీకరించి మినిట్స్ కాపీ ఇచ్చారన్నారు. నేటి వరకు అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదన్నారు.

## పార్టీ భలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయండి : కె.కె రాజు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్) :** విశాఖ జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవి లో పలువురు నాయకులు నూతనంగా నియమితులైన సందర్భంగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె కె రాజు ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు..ఈసందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీలో పదువులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రెసిడెంట్స్ అంబటి శైలేష్, ఏం. సునీల్,స్టేట్ జాయింట్ సెక్రటరీ పి. వి. నారాయణ, జిల్లాఅధికార పతినిధి భోగవల్లి గోవింద్, 26వ వార్డు అధ్యక్షుడు బొడ్డేటి కిరణ్, పోతిబంతి హరి,మురళి కృష్ణరెడ్డి, గాలిప్రసాద్,రోహిత్, విజయపాల్, కృపా, గణేష్,రాయ్,సూరిబాబు, సిద్దు తదితరులు పాల్గొన్నారు,

## గంట్యాడలో వైభవంగా ఎల్లారమ్మ తల్లి పండగ మహోత్సవం

**గంట్యాడ, ఫిబ్రవరి 24 (నేటి మ దేశమ్) :** గంట్యాడ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ ఎల్లారమ్మ తల్లి పండగ మహోత్సవం శోభాయమానంగా కొన సాగుతోంది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా కొండపల్లి శ్రీనివాస్ విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలకు మరింత రంజుగా మార్చారు.



భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు విభాగం కఠిన బందోబస్తు చేపట్టింది. గ్రామంలోని ప్రధాన రహదారులు, ఆలయ పరిసర ప్రాంతాలు, కార్యక్రమ స్థలాలలో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించారు. భద్రతా చర్యల్లో భాగంగా ట్రాఫిక్‌ను సక్రమంగా నియంత్రించారు. మహోత్సవం సందర్భంగా సాంప్రదాయ కార్యక్రమాలు, భజనలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, స్థానికులు ఈ వేడుకను భక్తి, ఆనందాలతో సాగదీశారు. గ్రామం మొత్తం పండగ వాతావరణంలో రాత్రి దాకా ఉత్సాహంగా కనిపించింది.

## ఆదాయం వంతంగా అడివి వ్యవసాయం

- ఎన్విరాన్మెంటల్ సైన్స్ చదివి అనేక వ్యవసాయ పద్ధతులు
- పురాతన పద్ధతి లో ప్రకృతి ఆధారంగా అనేక పంటలు
- ఆకుకూరల నుండి దేశీయ పండ్లు మొక్కలు పెంచుతున్న జగదీష్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ఆదాయం వంతంగా అడివి వ్యవ సాయం చేస్తున్న అద్భుత మైన దృశ్యం అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తామరబ్బ పంచాయతీ పల్లెపు కొరాబు గ్రామంలో కనిపిస్తుంది. సనపల జగదీష్ పెరిగింది విశాఖపట్నం మహా నగరంలో, చదివింది ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, కానీ పురాతన పద్ధతి లో ప్రకృతి ఆధారంగా అనేక పంటలు పండించడం విశేషం. అతని సతీమణి డాక్టర్ ఇందుకూరి విష్ణు ప్రియ కూ వ్యవసాయం అంటే మక్కువ కావడంతో ఇద్దరూ ఇష్టంగా వ్యవసాయం చేస్తున్నారు. ఈమె సైతం ఎన్విరాన్మెంటల్ సైన్స్ లో డాక్టరేట్ చేయడం విశేషం. వీరిరువురు ఆకుకూరల నుండి అనేక వృక్షాలు పెంచుతున్న ఈ పొలాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించాలి. వ్యవసాయం దండగ, పెట్టుబడి పెట్టడమే ఆదాయం ఉండదని చెప్పేవారు అధికం. ఇటువంటి పరిస్థితుల్లో గడిచిన అయిదు సంవత్సరాలుగా ప్రకృతి ఆధారంగా వీరు పంటలు పండించడం విశేషం. పట్టభద్రులు సాగిస్తున్న వ్యవ సాయాన్ని వీక్షించడానికి విశాఖపట్నం నుంచి గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, మ్యాంగో మేన్ అప్పాజీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఇంజినీర్ అల్లు గోపి, గోశాల ప్రతినిధి అచ్యుత రావు, సనపల ప్రసాద్ తదితరుల బృందం జగదీష్ కు చెందిన సమతుల్య ఫామ్ ను సందర్శించింది. వీరంతా అక్కడ పిలకలు తొలగించకుండా అరటి సాగు చేయడం చూసి ఆశ్చర్యపోయారు. ఒకే చెట్టు గుంపులుగా పెంచడం, ఆ గుంపులో రెండు మూడు గెలలు బలంగా పెరగడం గమనించారు.

బోదెలు వేసి ఆకుకూరలు, కాయగూరలు పెంచడం, అడవి వ్యవసాయ పద్ధతి లో పండ్లు తోటలు పెంచడం, ప్రకృతి ఆధారంగా మల్చింగ్ పద్దతులు ద్వారా పంటలు పండించడం, రసాయనాలు వినియోగిం చకుండా అధిక దిగుబడి సాధించడం చాలా గొప్ప విశేషం. 150 కి పైగా పంటలు పండిస్తున్న ఈ యువత దేశంలో యువతకు ఆదర్శం అని ఈ పొలాన్ని సుందర్శించిన బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది.



# బ్రెడ్ రోల్స్

**కావలసిన పదార్థాలు: బ్రెడ్ స్లయిసెస్: 8, ఆలుగడ్డలు: 2 (మధ్య రకానివి), ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కొత్తిమీర తురుము: ఒక టేబుల్ స్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, ధనియాల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.**

కావలసిన పదార్థాలు:

బ్రెడ్ స్లయిసెస్: 8, ఆలుగడ్డలు: 2 (మధ్య రకానివి), ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కొత్తిమీర తురుము: ఒక టేబుల్ స్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, ధనియాల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**బ్రెడ్ రోల్స్ తయారీ విధానం:**

ముందుగా ఆలుగడ్డలను ఉడకబెట్టి పొట్టు తీసుకోవాలి. ఒక గిన్నెలో ఉడికించిన ఆలుగడ్డలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, కారం, ఉప్పు, ధనియాల పొడి, కొత్తిమీర తురుము వేసి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. బ్రెడ్ స్లయిసుల అంచులు తీసేసి నీటిలో ముంచి అరచేతిలో వేసుకుని నీరు పోయేలా ఒత్తి, మధ్యలో ఆలుగడ్డ మిశ్రమం ముద్దపెట్టి అంచులు మూసి బుల్లెట్లలా చేసుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చేసి పెట్టుకున్న రోల్స్ వేసి దోరగా వేయించుకుంటే బ్రెడ్ రోల్స్ రెడీ. టమాట సాస్, గ్రీన్ చట్నీ వీటికి చక్కని జోడీ.

# వేసవిలో షురువైన ఆవకాయ పచ్చళ్ల సీజన్..

## మామిడి తొక్కుల్లో ఈ వెరైటీలు ట్రై చేశారా?



మండే ఎండలతోనే మామిడి సీజన్ వస్తుంది. తినేందుకు రసాలు.. పచ్చడి పెట్టుకునేందుకు కాయలు పక్వానికి వచ్చే సమయం. నిల్వ పచ్చడి పెట్టుకునేవారు తోటలు, మార్కెట్‌ల చుట్టూ తిరిగి మంచి కాయలు కొనుగోలు చేసే పనిలో నిమగ్న మయ్యారు. తమ ఇంటి అవసరాలతోపాటు పచ్చళ్లు పెట్టి విక్రయించేవారికీ ఇది సమయమే.

మండే ఎండలతోనే మామిడి సీజన్ వస్తుంది. తినేందుకు రసాలు.. పచ్చడి పెట్టుకునేందుకు కాయలు పక్వానికి వచ్చే సమయం. నిల్వ పచ్చడి పెట్టుకునేవారు తోటలు, మార్కెట్‌ల చుట్టూ తిరిగి మంచి కాయలు కొనుగోలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. తమ ఇంటి అవసరాలతో పాటు పచ్చళ్లు పెట్టి విక్రయించేవారికీ ఇది సమయమే. ఆహా ఏమి రుచి.. తినరా మైమరిచి.. అని నోరూరించే విధంగా పచ్చళ్లు తయారీ చేసే పనిలో లీనమయ్యారు. ఏప్రిల్, మే నెల వచ్చిందంటే మామిడికాయలు పక్వానికి రావ డంతో పప్పుతోపాటు ముక్కలను పచ్చడి పెట్టుకుని ఆ రుచిని ఆస్వాదిస్తుంటారు. ఏడాదికి సరిపడా పచ్చడి తయారు చేసి నిల్వ పెట్టుకుంటారు.

ఇంట్లో కూర లేకపోయినా భోజనంలో మామిడికాయ కారం వేసుకుని రుచిగా లాగించేస్తారు. పచ్చడిలో నెయ్యి లేదా మీగడ కలుపుకుని తింటే ఆ రుచి వర్ణనకందని విధంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో మామిడి కాయ పచ్చళ్లను వివిధ రకాలుగా పెట్టుకుంటారు. చిన్న రసాలు, గులాబీలు, మల్లిక, తోతాపురి, నాటు మామిడి కాయలతో పచ్చడి పెట్టుకుంటారు. చిన్న రసాల కాయలు మంచి పీచుతో ఉండి.. కారం కూడా ఎక్కువ కాలం మన్నడంతోపాటు రుచిగా ఉంటుంది. ముక్కలు గట్టిగా ఉండి పీచుకు కారం, ఉప్పు పట్టి టేస్టీగా ఉంటుంది.

మామిడి కాయలతో అనేక రకాల పచ్చళ్లు పెట్టుకోవచ్చు. తినాలనే కోరిక ఉండాలే కానీ రోజుకో రకం పచ్చడిని తినేయవచ్చు.

# ఎముకల ఆరోగ్యం దెబ్బతీసే కారణాలివే.!



ఎముకల ఆరోగ్యాన్ని కొన్ని విషయాలు దెబ్బ తీస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. కదలకుండా ఎక్కువ సేపు ఒకే దగ్గర కూర్చోవడం, పడుకోవడం వల్ల ఎముకలు బలహీన పడతాయి. వ్యాయామం చేయకపోయినా బోన్స్ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఫుడ్ సమయానికి తీసుకోకపోవడం, సూర్యరశ్మి తగలకపోవడం వంటి కారణాలతో ఎముకల దెబ్బతింటాయి. రోజూ 1000 నుంచి 1200 మి.గ్రా కాల్షియం ఉన్న ఆహారం తీసుకోవాలి. పాలు, గుడ్లు తినాలంటున్నారు.

# అధికంగా ఆవలింతలు వస్తున్నాయా?



సాధారణంగా నిద్రపోయే ముందు లేదా అలసటగా అనిపించినపుడు ఆవలింత వస్తుంది. అలా కాకుండా మరికొన్ని సందర్భాల్లోనూ ఆవలింతలు వస్తాయి. మగతగా ఉండటం, విసుగు అనిపించడం లేదా అలసటగా ఉన్నప్పుడు, నిద్ర లేమి, దీర్ఘకాలికమైన ఒత్తిడి, డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు, నీరసంగా ఉన్నప్పుడు ఆవలింతలు వస్తాయి.

ఆవలింతలు తగ్గడానికి రోజూ సరైన నిద్ర అవసరం. మధ్యాహ్నం అతిగా నిద్రపోవడం నివారించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

# జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందా?



డ్రైఫ్రూట్స్ తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా జీడిపప్పు వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగు తుందని కొందరు నమ్మకం. జీడిపప్పు తింటే కొలెస్ట్రాల్ పెరుగుతుందనే దాంట్లో ఏమాత్రం నిజం లేదు. జీడిపప్పు ఖచ్చితంగా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీడిపప్పులో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, ఫాస్పరస్, మెగ్నీ షియం, జింక్, థయామిన్, విటమిన్ బి6, విటమిన్ కె, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. జీడిపప్పు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉండడంతో పాటు

కాళ్ల నొప్పులు దూరమవుతాయి. జీడిపప్పు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. వయసుతో పాటు వచ్చే ముడతలను తగ్గిస్తుంది.

# నెయ్యి తింటే బరువు పెరుగుతారా? తగ్గుతారా?



నెయ్యి తింటే బరువు పెరుగుతారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసుకోవాలి. నెయ్యి తింటే బరువు పెరుగుతారనేది అపోహ మాత్రమే. నిజానికి రోజూ నెయ్యి తీసుకోవడం వల్ల అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గుతారు. అయితే రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్‌ల నెయ్యిని మాత్రమే తీసుకోవాలి.

నెయ్యిలోని కొవ్వు పదార్థాలు మనకు మేలు చేస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

నెయ్యిని రోజూ తీసుకుంటే అల్సర్, జీర్ణ సమస్యల నుంచి ఉపశమం దక్కుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. ఉదయం పరిగడుపున నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్ధకం సమస్య ఉండదు. ఆకలి మందగించిన వారు ఉదయాన్నే పరిగడుపున నెయ్యి తినడం వల్ల ఆకలి బాగా పెరుగుతుంది. నెయ్యి రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతమవుతుంది. వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి. నెయ్యిలో ఉండే కన్జుగేటెడ్ లినోలిక్ యాసిడ్.. కేన్సర్, మధుమేహం రాకుండా కాపాడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ నెయ్యి పనిచేస్తుంది. హృదయం పనితీరును మెరుగుపరుస్తుంది. తక్షణ శక్తిని ఇస్తుంది కూడా.



# రాగులతో అందం, ఆరోగ్యం మీ సొంతం!!



మన శరీరానికి ఎన్నో రకాల ఆరోగ్యకర ప్రయోజనాలను అందించే సిరి ధాన్యాలలో రాగులు కూడా చాలా ముఖ్యమైనవి. వీటితో చాలా మంది చాలా రకాల పదార్థాలను చేసుకుని తింటుంటారు. అయితే రాగులతో జావ చేసుకుని తాగితే దాంతో ఎన్నో రకాల లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా వేసవికాలంలో రాగి జావా తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యలకు పరిష్కారంగా రాగులు ఉపయోగ పడతాయి.. రాగులతో కలిగే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

రాగుల్లో అమినోయాసిడ్స్ వీటిన ట్రిప్టోఫాన్ అనే అమినోఆమ్లం కలిగి ఉండటం వల్ల రాగులు ఆకలి తగ్గిస్తుంది. మరియు బరువును నియంత్రణలో ఉంచుతుంది. రాగిపిండితో తాయారు చేసే ఆహారాలు తీసుకోవడం వల్ జీర్ణక్రియను నిదానం చేస్తుంది . అందుకే అదనపు క్యాలరీలను గ్రహించ కుండా





దూరంగా ఉంచుతుంది. మరియు రాగుల్లో ఉన్న ఫైబర్ వల్ల కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దాంతో అధికంగా ఆహారం తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. రాగుల్లో క్యాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉండేందుకు సహాయపడుతుంది. రాగులు బలవర్దకమయిన ధాన్యం. దానిలోని కాల్షియం పిల్లల సక్రమ ఎదుగుదలకు తోడ్పడుతుంది. అమితపుష్టిని కలిగిస్తుంది. అలాగే వయస్సు పెరిగే వారికి కూడా ఇందులోని కాల్షియం బాగా సహాయపడుతుంది. ఇంకా మహిళలు ఎము కల పటుత్వానికి రాగులతో తయారు చేసిన రాగి మాల్ట్‌ను తాగడం మంచిది.

రాగి మాల్ట్ ఎముకల పటుత్వానికి ధాతువుల నిర్మాణానికి తోడ్పడుతుంది. అలాగే రాగుల్లో ఉండే పోషకాలు కూడా మనకు అందుతాయి. ముఖ్యంగా ప్రోటీన్లు, ఎ, బి, సి విటమిన్లు, మినరల్స్ మనకు అందుతాయి. దీంతో జీర్ణశక్తి పెరుగుతుంది.

మధుమేహ వ్యాధికి రాగులతో చేసిన ఆహార పదార్థాలు, రాగుల గంజి, పాలల్లో కలిపిన రాగుల పానీయం చక్కని ఔషధంగా పనిచేస్తుంది. రాగులను నిత్యం ఆహారంలో భాగం చేసుకుంటే వృద్ధాప్య ఛాయలు త్వరగా రావు. చర్మం కాంతివంతంగా ఉంటుంది. ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు.





# ఆరోగ్యానికి.. ఆకు తోడు



**ఆకుకూరలు చేసే మేలు గురించి ఎంత చెప్పినా ఇంకా ఎంతో కొంత మిగిలే ఉంటుంది. కానీ మనకు తెలిసిన ఆకు కూరలకంటే తెలియనవే ఎక్కువ. అలా అరుదుగా చేసే ఆకుకూరల వంటకాలే ఇవన్నీ.**

ఆకుకూరలు చేసే మేలు గురించి ఎంత చెప్పినా ఇంకా ఎంతో కొంత మిగిలే ఉంటుంది. కానీ మనకు తెలిసిన ఆకు కూరలకంటే తెలియనవే ఎక్కువ. అలా అరుదుగా చేసే ఆకుకూరల వంటకాలే ఇవన్నీ. గుంటగలగరాకు పచ్చడి, ఉత్తరేణాకుపప్పు ఇంకా మరికొన్ని రకాల గురించి చదివేయండి..

**కామంచి లేదా కాకమాచి ఆకుతో**



కావాల్సినవి: కామంచి ఆకు- కప్పు, కందిపప్పు- కప్పు, పచ్చిమిర్చి- ఐదు, చింతపండు గుజ్జు- చెంచాన్నర తాలింపుకోసం: జీలకర్ర, ఆవాలు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు, ఇంగువ, ఎండుమిర్చి- 2 పులుపు కోసం చింతపండు లేకపోతే టొమాటోని వాడుకోవచ్చు.

తయారీ: కుక్కర్‌లో ఆకు, పప్పు వేసుకుని మెత్తగా ఉడికించుకోవాలి. తర్వాత చింతపండు గుజ్జు, ఉప్పు, పచ్చిమిర్చి వేసి మరోసారి ఉడికించుకోవాలి. చివరిగా జీలకర్ర, ఆవాలు, ఎండుమిర్చి, ఇంగువ, వెల్లుల్లితో పోపు పెట్టుకుంటే సరి.

లాభాలు: బీపీని అదుపులో ఉంచుతుంది. కాలేయ సమస్యలకు చక్కని మందు.

**సెనగాకు కూర**



బజారులో సెనగలతోపాటు ఆకు కూడా దొరుకుతుంది. దీంతో కూర వండుకోవచ్చు. లేదంటే కుండీల్లో సెనగలు వేసినా మొలకెత్తుతాయి. వాటినీ వండుకోవచ్చు.

కావాల్సినవి: సెనగాకు- రెండు కప్పులు, పెసరపప్పు- కప్పు, నూనె- రెండు చెంచాలు, పచ్చిమిర్చి- ఆరు, కొబ్బరి- అరకప్పు తాలింపు దినుసులు: ఆవాలు, జీలకర్ర, ఇంగువ, పసుపు, ఎండుమిర్చి

తయారీ: పెసరపప్పుని అరగంటముందు నానబెట్టుకోవాలి. సెనగాకును శుభ్రం చేసుకుని పెట్టుకోవాలి. మూకుడులో కొద్దిగా నూనె వేసి వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, పసుపు, మిర్చి, ఇంగువతో పోపు వేసి పచ్చిమిర్చి కూడా వేసుకోవాలి. అవి వేగాక నానబెట్టిన పెసరపప్పు వేసి వేయించాలి. అది కొద్దిగా వేగాక సెనగాకుని వేసి ఉప్పు వేసి చిన్న మంటమీద మూత పెట్టి మగ్గనివ్వాలి. కూర మగ్గాక తురిమిన పచ్చికొబ్బరి, కొత్తిమీర వేసి కాసేపు మూత పెట్టి ఉంచి వేగనివ్వాలి. సెనగాకు పొడి కూర సిద్ధం. కూర మొత్తం ఉడికి దగ్గర పడగానే నిమ్మరసం వేసి కలుపుకొంటే చాలా రుచిగా ఉంటుంది.

లాభాలు: సెనగాకులో పీచు, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. బరువు తగ్గడానికి సహకరిస్తుంది.

**ముల్లంగి ఆకు పకోడి**



కావాల్సినవి: సన్నగా తురుమిన ముల్లంగాకు- కప్పు, సెనగపిండి- కప్పు, బియ్యప్పిండి- 2 చెంచాలు, పల్లీలు- రెండు చెంచాలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి- 4, జీలకర్ర- చెంచా, పసుపు, ఇంగువ- కొద్దిగా, తరిగిన కొత్తిమీర- రెండు చెంచాలు

తయారీ: గిన్నెలో తరిగిన ముల్లంగాకు, ఉప్పు, కొత్తిమీర, ఉంటే కొద్దిగా పాలకూర కూడా వేసుకుని కొద్దిగా నీళ్లు చిలకరించి కాస్త గట్టిగా కలుపుకోవాలి. పిండిని కాగుతున్న నూనెలో పకోడీల్లా వేసుకోవడమే. నచ్చితే ఉల్లిపాయ ముక్కలు, ఉల్లి ఆకు కూడా వేసుకోవచ్చు. లాభాలు: చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉండే ఆకు.

**ఉత్తరేణి ఆకుతో పప్పు**



కావాల్సినవి: ఉత్తరేణి ఆకు- కప్పు, పెసరపప్పు- కప్పు, పచ్చిమిర్చి- నాలుగు, కారం- చెంచా, చింతపండు గుజ్జు- చెంచా, తాలింపుకోసం- జీలకర్ర, ఆవాలు, పసుపు, ఇంగువ, కరివేపాకు, ఎండుమిర్చితయారీ: కుక్కర్‌లో పెసరపప్పు, ఉత్తరేణాకు వేసుకుని మెత్తగా ఉడికించుకోవాలి. ఇందులో ఉప్పు, పచ్చిమిర్చి వేసి, కొద్దిగా చింతపండు రసం లేదా నిమ్మరసం వేసి కాసేపు ఉడికించి చివరిగా ఇంగువతో పోపు పెట్టుకోవడమే.

లాభాలు: ఉత్తరేణికి చర్మవ్యాధులని నయం చేసే గుణం ఉంది. దంత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

# రూ.3.31 లక్షల నకిలీ సిగరెట్లు పట్టివేత



**విజయనగరం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** సత్తెనపల్లి పట్టణంలో భారీగా నకిలీ సిగరెట్లు పట్టుకున్నారు. వడ్డవల్లి ఆంజనేయ స్వామి ఆలయం వెనుక బజార్‌లోని 15వ వార్డుకు చెందిన వ్యాపారి నోముల కోటేశ్వరరావు ఇంట్లో విజిలెన్స్ -- ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ అధికారులు సోమవారం రాత్రి తనిఖీ చేశారు. బిల్లులు లేని, నాసిరకం సిగరెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. జిటిపిఎల్ విమల్, డిజిఆర్‌యుఎం బ్లాక్, గోల్డ్ విమల్, గోల్డ్ సాండ్, పలాన్స్‌ను స్వాధీనం చేసుకోగా వీటి విలువ రూ. 3.31లక్షలని అధికారులు తెలిపారు. వీటిపై వ్యాపారిని ప్రశ్నించగా పట్టణలోని ఉయ్యూరు సుబ్బారావు గుప్తా వీటిని కొనుగోలు చేస్తున్నట్లు కోటేశ్వరరావు అంగీకరించారు. దీంతో ఇద్దరిపైనా కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ కే. చంద్రశేఖర్, అసిస్టెంట్ జియలజిస్ట్ అనిల్‌బాబు, సబ్ ఇన్స్పెక్టర్ అమీర్, విఆర్ఓ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కె.ఎల్. పురంలోని శ్రీ లక్ష్మీగణపతి జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న గదులను సందర్శించి, వారికి కల్పించిన వసతులపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎక్కడా అవకాశం లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఏవైనా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.

## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు




**పార్వతీపురం ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** జిల్లాలో మార్చి 16 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని డీఆర్వో కె.హేమలత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. '2022-23 నుంచి వరుసగా మూడుసార్లు రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కూడా మన జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలి. సుమారు 10,646 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. 68 పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదు పాయాలు కల్పించాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి. ఉద యం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి. 144 సెక్షన్ అమలు చేయాలి. పరీక్షా పేపర్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి.. సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి. ఆర్టీసీ బస్సులు సమయానుకూలంగా నడపాలి. పరీక్ష కేంద్రాల వల్ల 108 అంబులెన్స్, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.' అని తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో బ్రహ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో వాన



**సాలూరు, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** సాలూరు అర్బన్, రూరల్‌లో సోమవారం సాయంత్రం ఆకస్మికంగా ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తారెత్తించగా.. ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమైంది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. గాలుల కారణంగా కరకవలస వద్ద దండిగాం రోడ్డుపై అడ్డంగా భారీ చెట్టు నేలకూలింది. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులకు కాసేపు ఇక్కట్లు తప్పలేదు.

## వచ్చే నెల 25న ఏయూ స్నాతకోత్సవం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ఆంధ్ర విశ్వ విద్యాలయం 91, 92వ సంయుక్త స్నాతకోత్సవాన్ని మార్చి 25వ తేదీ ఉదయం 11 గంటలకు ఆర్కే బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.రాంబాబు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. గతంలో దరఖాస్తు చేసిన వారంతా ఈ స్నాతకోత్సవంలో పట్టాలు అందుకోనున్నారు. స్నాత కోత్సవ పట్టాలను స్వీకరించే వారంతా ఉదయం 10 గంటలకు ప్రాంగణానికి చేరుకుని తమకు కేటాయించిన స్థానంలో కూర్చోవాలని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

# విచ్చలవిడిగా యాంటీ బయోటిక్స్ విక్రయాలు



**ఏలూరుఅర్బన్/ జంగారెడ్డిగూడెం : ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఔషధ దుకాణాలపై ఏలూరు రీజియన్(జోన్--2) పరిధిలోని పూర్వపు ఉభయ గోదా వరి, కృష్ణా జిల్లాలకు చెందిన ఔషధ నియంత్రణా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సోమవారం మూకుమ్మడిగా ఆకస్మిక తనిఖీ లు చేశారు. మొత్తం 44 రిటైల్ ఔషధ దుకాణాల్లో జరిపిన దాడుల్లో వినియోగదారులకు విక్రయించిన ఔషధాలకు బిల్లులు ఇవ్వకపోవడం, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయాటిక్స్ మందులను విక్రయి స్తుండటం, తదితర ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్టుగా నిర్ధారణకు రావడంతో ఉమ్మడి జిల్లాలో పలు షాపులపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ నిబంధనల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ప్రాంతీయ డ్రగ్ కంట్రోల్ (అడ్మినిస్ట్రేషన్) డిప్యూటీ డైరెక్టర్ ఏ.టీ.వీ. రమాదేవి వెల్లడిం చారు. జంగారెడ్డిగూడెం, ఏలూరు, భీమవరంలోని దుకాణాల్లో నిర్వహిం చిన ఈ ఆకస్మిక తనిఖీల్లో ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఒంగోలు, పశ్చిమ గోదావరి జిల్లాల ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీరామ్మూర్తి, లక్షణ్, జ్యోతి, మరో 14 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొ న్నారు. నిబంధనలు ఉల్లంఘించిన షాపుల యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌పై మాత్రమే మందులు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసిన మందులకు బిల్లులను పొందాల్సిన బాధ్యతను కూడా పాటించాలని కోరారు. ఆకస్మిక దాడులు/తనిఖీలు ఇకమీదట కూడా కొనసాగుతాయన్నారు.

# క్రీడాకారులకు శిక్షణ అవసరం




**పార్వతీపురం, ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్) :** జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడా కారు లను గుర్తించి వారికి సరైన వేదికను కల్పించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి చాంపియన్లుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే క్రీడాకారులకు నిరంతర శిక్షణ అవసరమని చెప్పారు. సోమవారం మండలం లోని నర్సిపురం జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణ లో క్రీడాపాఠశాల విద్యార్థుల ఎంపిక ప్రక్రియకు కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ విద్యార్థుల్లోని శారీరక సామర్థ్యం, నైపుణ్య పరీక్షలు ఎంపిక ఈనెల 27 వరకు జరుగుతా యన్నారు. షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్సిబిలిటి పరీక్ష, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ వంటిపోటీలు నిర్వహిస్తారన్నారు. ఎంపికైన క్రీడా కారులకు క్రీడా పాఠశాలల్లో ఉచిత వసతి, పౌష్టి కాహారం, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కోచింగ్ అందించ నున్నట్లుతెలిపారు. కార్యక్రమం లో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీధరరావు, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన విఆర్ఒ



**భోగాపురం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** మండలం లోని సవరవిల్లి గ్రామ విఆర్ఒ అంబటి పైడి చిట్టిబాబు సోమవారం సాయంత్రం ఓ రైతు వద్ద నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎసిబి అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. అంబటి పైడి చిట్టిబాబు సవరవిల్లి విఆర్ఒగా విధులు నిర్వహిస్తూ, అమటాం రాయివలస గ్రామానికి కూడా ఇన్‌చార్జ్ విఆర్ఒగా వ్యవహరిస్తున్నారు. అమటాం రాయివలస రెవెన్యూ పరిధిలోని చాకివలస గ్రామానికి చెందిన రైతు లంక నరిసింహులుకు 0.738 సెంట్ల భూమి ఉంది. ఆ భూమి రికార్డుల్లో తన తండ్రి పేరుపై ఉండడంతో, దానిని తన పేరుమీదకు మార్పించేందుకు ఆయన తన అన్న కుమారుడు లంక బంగారునాయుడుకు బాధ్యతలు అప్పగించారు. బంగారునాయుడు గత ఏడాది అక్టోబర్‌లో విఆర్ఒను కలిసి భూమికి సంబంధించిన వివరాలు తెలియజేశారు. అప్పటినుంచి పలుమార్లు కలిసినా పని ముందుకు సాగలేదు. ఆ భూమిని రికార్డుల్లో నమోదు చెయ్యా లంటే లంక నరసింహులు తండ్రి డెత్ సర్టిఫికెట్, ఎఫ్ఎంసి సర్టిఫికెట్ తీసుకురావాలని విఆర్ఒ చెప్పారు. లేని పక్షంలో ముందుగా రూ. 3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశా రని. తర్వాత రూ. 2.50 లక్షలు ఇవ్వా లని విఆర్ఒ డిమాండ్ చేసినట్లు రైతు బంగారు నాయుడు ఆరోపించారు. తాము పేదవాళ్లమని అంత మొత్తాన్ని ఇవ్వ లేమని కోరగా, చివరికి రూ. 2.40 లక్షలకు ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో లంక బంగారునాయుడు ఎసిబి అధికారులను ఆశ్రయించగా, ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం లక్ష రూపాయలను రైతు నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం విఆర్ఒ తీసుకుంటున్న సమయంలో ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## ఇల్లు కొంటే స్థలం ఫ్రీ ..!




**పాలకొల్లు (పశ్చిమ గోదావరి) ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ఇల్లు కొంటే స్థలం ఫ్రీ.. ఇదేమిటి టూత్ పేస్ట్ కు టూత్ పేస్ట్ ఫ్రీ.. సబ్బు కు సబ్బు ఫ్రీ.. కదా... ఇల్లు కొంటే స్థలం ఫ్రీ నిజమేనా అని అనుమానం వస్తుంది. అయితే ఇది నిజమేనండి .. పాలకొల్లు రైల్వే గేట్ వద్ద ఒక ఇల్లు రూ.కోటి 35 లక్షలకు అమ్మకానికి పెట్టారు. ఈ ఇంటిని కొన్నవారికి బోళ్ళవారి లేఔట్ లో 100 గజాలు స్థలం ఫ్రీ అని యజమాని చెబుతున్నారు. అక్కడ బోర్డు కూడా పెట్టారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ బిజినెస్ స్తబ్దంగా ఉన్న నేపథ్యంలో ఇలాంటి ఆఫర్లు ఇంకా ముందు ముందు రావచ్చు..!

# ఎర్రన్నాయుడు చిరస్మరణీయుడు

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

### ఘనంగా ఎర్రన్న జయంతి



**కోటబొమ్మాళి ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చిరస్మరణీయుడని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం ఎర్రన్నాయుడి జయంతి సందర్భంగా స్వగ్రామం నిమ్మాడ గ్రామంలోని ఎర్రన్న ఘాట్ వద్ద తల్లి విజయకుమారి, కుటుంబసభ్యులతో కలిసి రామ్మోహన్ నాయుడు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీ ఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరివరప్రసాద్, రిటైర్డు ఎస్పీ కింజరాపు ప్రభాకర్, నిమ్మాడ సర్పం చ్ కింజరాపు సురేష్‌కుమార్, టీడీపీ జిల్లా అధ్య క్షుడు మొదలవలస రమేష్, పార్టీ నా యకులు చౌదరి బాబ్జీ, ధనలక్ష్మి, పీఎంజే బాబు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎర్రన్న విగ్రహానికి రాష్ట్ర క ళింగ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిం దరాజులు, టీడీపీ నాయకులు బోయిన రమేష్ తదితరులు నివాళులర్పించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎర్రన్న జయంతి కార్యక్రమాలు పార్టీ శ్రేణులు నిర్వహించారు. కాగా నిమ్మాడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ బ్రాంచ్ కార్యాలయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం ప్రా రంభించారు. తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్, ఎస్‌బీఐ అధికారులు పాల్గొన్నారు.

## 28 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు



**విజయనగరం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ ఇండోర్ ఆడిటోరియంలో ఈనెల 28వ తేదీ నుంచి వచ్చేనెల 4వ తేదీ వరకూ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ బ్యాడ్మింటన్ వెటరన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్టు బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి అప్పలనాయుడు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 35 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలిగిన పురుషులు, స్త్రీలకు.. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2వ తేదీ వరకూ మొదటి విడతగాను, 60 నుంచి 80 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి మార్చి 3 నుంచి 4వ తేదీ వరకూ సింగిల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

## తుఫాను వేళ .. మిర్చి రైతుల ఆందోళన



**గుంటూరు, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** అకాల వర్షం మిర్చి రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. తుఫాన్ ప్రభావంతో పండించిన పంట ఎక్కడ తడిసి పాడైపోతుందో అని మిర్చి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుండి ఈదురు గాలులు వేస్తుండడంతో పంటలపై కప్పిన పట్టాలు కూడా తొలగిపోయి పంట ఎక్కడ పాడైపోతుందో అని రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## పోలవరం జిల్లాలో పెద్ద పులి సంచారం కలకలం



**రాజమండ్రి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసి గూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధి కారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

# దురంధర్ టీమ్ భలే స్ట్రోక్ ఇచ్చింది

ప్రాణానికి ప్రాణం అనేది పాత సామెత. స్ట్రోకుకు స్ట్రోకు కొత్త ట్రెండ్. ఇటీవలే ఒక ఇంటర్నేషనల్ మ్యాగజైన్ కు చెందిన ఇండియన్ ఎడిషన్ అవార్డుల ఫంక్షన్ నిర్వహించింది. దానికి బాలీవుడ్ నుంచి బడా సెలబ్రిటీలు హాజరయ్యారు. సదరు బ్రాండ్ పవర్ అలాంటిది. కానీ దురంధర్ బృందం నుంచి ఒక్కరు రాలేదు. పన్నెండు వందల కోట్లకు పైగా వసూలు చేసి, ఎనభై రోజులకు దగ్గరవుతున్నా, ఇంకా థియేటర్లలో ఆడుతున్న అరుదైన మూవీగా, యాంకర్ గొప్పగా ప్రశంసిస్తూ అవార్డును తీసుకోవాల్సిందిగా కోరుతూ అనౌన్స్ మెంట్ ఇచ్చింది. తీరా చూస్తే అక్కడ ఎవరు లేరు. హీరో నుంచి దర్శకుడి దాకా అందరూ ఆబ్సెంట్. ఎందుకయ్యా అంటే దురంధర్ మీద నెగటివ్ రివ్యూ ఇచ్చి దీన్నో యాంటీ పాకిస్థాన్ కంటెంట్ గా వర్ణించిన రివ్యూయర్ సదరు మ్యాగజైన్ ఎడిటర్ కాబట్టి. రిలీజ్ టైంలో ఆవిడ సమీక్ష మీద తీవ్ర విమర్శలు రావడంతో ఆ వీడియోని యూట్యూబ్ నుంచి తొలగించడం అప్పట్లో సంచలనం రేకెత్తించింది. అనలిస్ట్ గా చాలా పేరున్న ఆమెకు అదో బ్లాక్ స్పాట్ లా మిగిలిపోయింది. కట్ చేస్తే ఇప్పుడు వాళ్లే స్వయంగా అవార్డు ఇస్తామని చెప్పినా దురంధర్ టీం రాకుండా ఝలక్ ఇచ్చింది. సినిమా బాలేదని చెప్పడం తప్పు కాదు. అది వ్యక్తిగత అభిప్రాయం. కానీ శత్రుదేశానికి మద్దతనిపించేలా కామెంట్స్ చేయడం చాలా మందికి నచ్చలేదు. ఇప్పుడీ వీడియో ఎక్స్ లో బాగా వైరల్ అవుతోంది. దీని సంగతి అలా ఉంచితే దురంధర్ టీమ్ చాలా ఒత్తిడిలో ఉంది. మార్చి 19 విడుదల తేదీ ఎంతో దూరంలో లేకపోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ పరుగులు పెట్టిస్తూ ప్రమోషన్లను ప్లాన్ చేసుకొంటోంది. ముఖ్యంగా పోటీలో ఉన్న టాక్సిక్ ఎంతో అడ్వాన్స్ గా స్క్రీన్లను బ్లాక్ చేసుకునే పనిలో ఉండటంతో దురంధర్ 2 సైతం పరుగులు పెట్టాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ఏడాది అతి పెద్ద ఓపెనింగ్స్ తెచ్చుకునే అవకాశాలు ఉన్న రెండు సినిమాలు ఇలా పరస్పరం తలపడటం గురించి ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎవరైనా వెనక్కు తగ్గే అవకాశాలు నూటికి నూరు శాతం లేవు.






## చరణ్‌పై మచ్చ పడనివ్వని అల్లు శిరీష్



మెగా, అల్లు బంధం మీద ఎప్పటికప్పుడు రకరకాల ఊహాగానాలు, అనుమానాలు వస్తూనే ఉంటాయి. ఇరు కుటుంబాల మధ్య సంబంధాలు ఒకప్పట్లా లేవంటూ సోషల్ మీడియాలో అభిమానులు తెగ చర్చించుకుంటూ ఉంటారు. కానీ సినిమా సంబంధిత విషయాలు ఎలా ఉన్నా కుటుంబ పరంగా కలవాల్సిన సందర్భాలు వచ్చినపుడు.. ఎంతో అన్యోన్యంగానే వ్యవహరిస్తుంటారు ఇరు కుటుంబాల సభ్యులు. అల్లు వారి కుటుంబంలో మార్చి 6న ఒక శుభకార్యం జరగనున్న సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ చిన్న కొడుకు శిరీష్ ఆ రోజే ఒక ఇంటివాడు కాబోతున్నాడు. గత కొన్ని రోజులుగా పెళ్లి పనులు జోరుగా జరుగుతున్నాయి. ఓవైపు శుభలేఖలు పంచుతున్నారు. ఇంకోవైపు సంబరాలు జరుగుతున్నాయి. అల్లు బ్రదర్స్ కలిసి ఇటీవలే కుటుంబ సభ్యులు, సన్నిహితులకు గ్రాండ్ పార్టీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో రామ్ చరణ్ సైతం పాల్గొన్నాడు. ఐతే ఏటా ఈ సమయంలో చరణ్ స్వామి మాల వేస్తాడన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా మాలలో ఉండే పార్టీకి హాజరయ్యాడు. ఐతే అందరూ మద్యం తాగే పార్టీకి స్వామి మాల వేసుకున్న చరణ్ ఎలా వచ్చేడనే ప్రశ్నలు సామాజిక మాధ్యమాల్లో తలెత్తుతున్నాయి. ఇన్‌స్టాలో తాజాగా ఒక నెటిజన్ "చరణ్ స్వామి" అంటూ ఒక కామెంట్ పెట్టాడు. ఐతే స్వామి మాల వేసుకుని పార్టీలో పాల్గొన్నాడని చరణ్ మీద ఎక్కడ అపవాదు పడుతుందో అని అల్లు శిరీష్ ఈ కామెంట్ మీద వెంటనే స్పందించాడు. తమలో ఎవ్వరూ ఆల్కహాల్ ముట్టకముందే చరణ్ స్వామి ఈ పార్టీకి వచ్చాడని.. తమను విష్ చేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడని.. అయ్యప్పస్వామి పట్ల తన ప్రేమ, నిబద్ధత వేరని వ్యాఖ్యానించాడు. చరణ్ మీద ఎలాంటి అపవాదు పడకుండా జాగ్రత్త పడ్డ శిరీష్ మీద మెగా, అల్లు ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయం అయిన నయనికను మార్చి 6న హైదరాబాద్‌లో పెళ్లాడబోతున్నాడు శిరీష్.

# రోమియో రక్తంలో ఏం చూపించబోతున్నారు




న్యాచురల్ స్టార్ నాని తన ఇమేజ్ ని ఏ దిశగా తీసుకెళ్తున్నాడో ప్రేక్షకులకు పూర్తి క్లారిటీ వచ్చేస్తోంది. దసరాతో తెచ్చుకున్న మార్కెట్ ని సరిపోదా శనివారం, హిట్ 3తో బలపరుచుకుని ఆగస్ట్ లో రిలీజయ్యే ది ప్యారడైజ్ తో దాన్ని పీక్స్ కు తీసుకెళ్తాడనే నమ్మకం ఫ్యాన్స్ లో పూర్తిగా ఉంది. ఇదిలా ఉండగా దీని తర్వాత చేయబోయే మూవీ అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చేసింది. ఓజి ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో రూపొందబోయే మూవీకి బ్లడీ రోమియో టైటిల్ ఫిక్సైయిపోయింది. ఇది గతంలో లీకైన న్యూస్ అయినప్పటికీ ఫైనల్ గా అధికారిక ముద్ర పడింది. ఇవాళ నాని బర్త్ డేకి చిన్న యానిమేషన్ టీజర్ వదిలారు. హీరో క్యారెక్టరైజేషన్ ఎలా ఉండబోతోందో వేరే ఆర్టిస్టుల వాయిస్ ఓవర్ ద్వారా వినిపించారు. అదిరిరిపోయే వంటకు దినుసులు ఎంత ముఖ్యమో వాటిని అద్భుతంగా వాడే చెఫ్ కూడా అంతే అవసరం. అలాగే శత్రువులను తుదముట్టించి మాఫియా సామ్రాజ్యాన్ని చేజిక్కించుకోవాలనుకునే వాళ్లకు తెగించే మనస్తత్వం, అడ్డొస్తే చంపిపారేసే క్రూరత్వం ఉండాలి. అలాంటి చేయి తిరిగిన వంటగాడే రోమియో. పేరుకి తగ్గట్టే ఇతనికో ప్రేమకథ కూడా ఉంటుంది. విజువల్స్ లో కిచెన్, సిలిండర్, దానికి బాంబు కట్టడం, రోమియో నాన్ వెజ్ వండటం, బిల్డింగ్ బ్లాస్ట్ అయితే అతనొక్కడే బయటికి రావడం ఇవన్నీ కార్టూన్ స్టైల్ లో చూపించారు. మొత్తానికి రోమియో రక్తంలో హింస బాగానే ఉండబోతోంది. గ్యాంగ్ స్టర్ అని స్పష్టంగా చెప్పేశారు కాబట్టి మరో ఓజి లాంటి కంటెంట్ తో సుజీత్ ఏదో మేజిక్ చేయడానికి రెడీ కాబోతున్నారు. వేసవి నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నారు. ప్రవీణ్ వైరా దీనికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చగా ఈ కాన్సెప్ట్ మీద పెద్ద టీమే వర్క్ చేసింది. వెంకట్ బోయిన్ పల్లి నిర్మాతగా వ్యవహరించే ఈ మూవీ హీరోయిన్, టెక్నికల్ టీమ్ తదితర వివరాలు వెల్లడించాల్సి ఉంది. దసరా, హిట్ 3 ది థర్డ్ కేస్, సరిపోదా శనివారం, ప్యారడైజ్ ఇలా లైనప్ మొత్తాన్ని ఇంటెన్స్ డ్రామాలతో నింపేస్తున్న నాని బ్లడీ రోమియోతో దాన్ని నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లబోతున్నాడు.



# బిజినెస్ న్యూస్



## గేమింగ్ లవర్స్ కోసం ఐకూ కొత్త ఫోన్.. ఊహించని ధరకు 15R



గేమింగ్ లవర్స్ ఎక్కువగా ఇష్టపడే ఐకూ బ్రాండ్ నుంచి మరో కొత్త స్మార్ట్‌ఫోన్ లాంచ్ అయ్యింది. ఐకూ 15 సిరీస్‌లో ఐకూ 15=ను దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. స్నాప్‌డ్రాగన్ 8 జన్ 5 ప్రాసెసర్, 7,600 ఎంఏహెచ్ బిగ్ బ్యాటరీతో ఈ ఫోన్‌ను తీసుకురావడం గమనార్హం. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో తీసుకొచ్చిన ఈ ఫోన్ ధర, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం.. ఊయీూ 15= ంజూవఎఱటఱ-ఝఱశీలం: ఐకూ 15ఆర్ ఆండ్రాయిడ్ 16తో కూడిన ఆరిజిన్ ఓఎస్ 6తో పనిచేస్తుంది. దీనికి నాలుగేళ్లు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. 6.59 అంగుళాల 1.5ఖ అమోలెడ్ డిస్‌ప్లే, 120ఎఓ రిఫ్రెష్ రేటుతో వస్తోంది. 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. హెచ్‌డీఆర్ 10 సర్టిఫికేషన్, గేమింగ్ సమయంలో 144 ఎఓ రిఫ్రెష్ రేటుతో ఈ ఫోన్ పనిచేస్తుంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ జన్ ఎస్5 ప్రాసెసర్ అమర్చారు. వెనుకవైపు 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ 700వీ ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉంది. ముందు వైపు 32 ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై 7, బ్లూటూత్ 6, టైప్-సీ పోర్ట్, ఐపీ68, ఐపీ 69 రేటింగ్‌తో వస్తోంది. ఇందులో 7,600 ఎంఏహెచ్ బ్యాటరీ 100ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. ఊయీూ 15= జూతీఱఎవ: ధర విషయానికొస్తే.. ఐకూ 15ఆర్ మూడు స్టోరేజీ వేరియంట్లలో లభ్యమవుతుంది. దీని ధర రూ.50 వేల పైనే ఉంటుందని ఊహించినప్పటికీ.. అంతకంటే తక్కువ ధరకే తీసుకురావడం గమనార్హం. 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.44,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీం 256జీబీ వేరియంట్ రూ.47,999, 12జీబీం 512జీబీ వేరియంట్ రూ.52,999గా నిర్ణయించారు. డార్క్ నైట్, ట్రయంఫ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. అమెజాన్, ఐకూ ఇండియా, వివో రిటైల్ స్టోర్లలో నేటి నుంచి బుకింగ్స్ స్వీకరిస్తున్నారు. మార్చి 3 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్/డెబిట్ కార్డు కొనుగోళ్లపై రూ.4వేలు డిస్కౌంట్ పొందొచ్చు. రూ.1899 విలువ చేసే ఐకూ/వివో టీడబ్ల్యూఎస్‌ను ఉచితంగా అందిస్తున్నారు.

## భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే



దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, కొత్త ఏఐ టూల్స్ మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,450 దిగువకు చేరాయి. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,052.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,294.66) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్ల నష్టంతో 25,424.65 స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5173 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ప్రముఖ ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ క్లాడ్ కోడ్ అనే కొత్త టూల్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పాతకాలపు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన జూదీూా కోడ్‌ను చాలా వేగంగా, తక్కువ ఖర్చుతో ఆధునీకరించవచ్చని ఆ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ప్రభుత్వాలు, ఇన్సూరెన్స్ సంస్థలు వాడే ఐబీఎం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లలో అత్యధికంగా ఈ లాంగ్వేజ్‌నే ఉపయోగిస్తారు. ఈ సిస్టమ్స్‌ను అప్‌డేట్ చేయడం ఐబీఎంకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఆంత్రోపిక్ ప్రకటన వల్ల ఐబీఎం వ్యాపారంపై ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఒక్కరోజే ఆ కంపెనీ షేర్లు 13 శాతానికి పైగా కుంగాయి. 26 ఏళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో ఐబీఎం నష్టాన్ని చవిచూసింది. ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు భారతీయ ఐటీ కంపెనీలపైనా ప్రభావం పడింది. ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సుంకాల విషయంలో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి టారిఫ్ భయాలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ భయాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

## ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు మోసం కేసు.. 24 గంటల్లో నిధులు వెనక్కి




చండీగఢ్: ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ శాఖలో చోటుచేసుకున్న మోసం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వానికి చెందిన రూ.556 కోట్ల నిధులు రికవరీ అయినట్లు హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ మంగళవారం వెల్లడించారు. రూ.22 కోట్ల వడ్డీ సహా దాదాపు రూ.556 కోట్ల నిధులు 24 గంటల్లో వెనక్కి వచ్చినట్లు అసెంబ్లీ సాక్షిగా సీఎం వెల్లడించారు. చండీగఢ్ శాఖలోని మధ్య, చిన్నస్థాయి ఉద్యోగులు కలిసి ఈ మోసానికి పాల్పడినట్లు బ్యాంకు తెలిపిందని సైనీ పేర్కొన్నారు. ఈ మోసానికి పాల్పడింది ప్రైవేటు వ్యక్తి అయినా, ప్రభుత్వ ఉద్యోగి అయినా సహించేది లేదన్నారు. హరియాణా ప్రభుత్వానికి చెందిన బ్యాంకు ఖాతాల నుంచి రూ.590 కోట్ల మేర మోసానికి గురైనట్లు బ్యాంక్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు ఏసీబీని ఆదేశించినట్లు సీఎం తెలిపారు. ఆర్థిక శాఖ కార్యదర్శి నేతృత్వంలోని ఓ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. మోసం కేసు వెలుగుచూసిన అనంతరం నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో 16 శాతం మేర పతనమైన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నేడు కోలుకున్నాయి. ఎన్ఎస్ఈలో ఒక శాతం లాభంతో రూ.71.08 వద్ద ట్రేడవుతోంది. హరియాణా ప్రభుత్వానికి సంబంధించి కొన్ని ఖాతాలకే ఈ మోసం పరిమితమైందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టరు, సీఈఓ వి.వైద్యనాథన్ తెలిపారు. శాఖలోని మిగతా వినియోగదార్ల ఖాతాలకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు.


# భూదేవిపేట గ్రామ అభివృద్ధికి ఉపముఖ్యమంత్రివర్యులు ప్రత్యేక దృష్టి



**విజయనగరం జిల్లా, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కార్య క్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఆ క్రమంలో భూదేవిపేట గ్రామం కు మహర్దశ పట్టింది. పంచాయతీ రాజ్ – – గ్రామీణ అభివృద్ధి శాఖపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చొరవతో, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమయ్యాయి. విజయనగరం జిల్లాలోని గజపతి నగరం మండలం పరిధిలో ఉన్న ఈ గ్రామంలో ప్రజలు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ముఖ్యంగా త్రాగునీటి సమస్యను తొలగించేందుకు, గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వాటర్ బోరింగ్ పనులు ప్రారంభ మయ్యాయి. దీని ద్వారా స్కూల్ విద్యార్థులకు మాత్రమే కాదు, పరిసర ప్రాంత ప్రజలకు కూడా తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుంది.గ్రామస్తులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి మరిన్ని అభివృద్ధి పథకాలు అంద ుతాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.మొత్తానికి, ప్రభుత్వ దృష్టి, నాయకత్వం, మరియు స్థానిక ప్రజల సహకారంతో భూదేవిపేట గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.

## నర్సిపల్లి మెట్టలో ఘనంగా

### శ్రీ అభయాంజనేయ స్వామి 20వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం



**వేపాడ, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** సోంపురం గ్రామ పరిధిలోని నర్సిపల్లి మెట్ట వద్ద గాడివారి కళల సమీపంలో మంగళవారం శ్రీ అభయాం జనేయ స్వామి 20వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. మహోత్సవం సంద ర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నసంతర్పణలో సమీపంలోని ఐదు గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిం చారు. భక్తులతో నరసపల్లి మెట్టు పరిసరం సందడిగా మారింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్లపరుగు పందాలు ఉత్సాహ పూరితం గా సాగి ప్రేక్షకులను విశే షంగా ఆకట్టుకున్నాయి. గ్రామీణ ఆటపాటల సాంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించే ఈ పోటీలు మహోత్సవానికి అందాన్ని తెచ్చాయి. సాయంత్రం నిర్వహించిన బాలనాగమ్మ బుర్రకథ కార్యక్రమం కూడా భక్తులను, ప్రేక్షకులను విశేషంగా రంజింపచేసింది. స్థానిక కళాకారులు తమ కళతో అందరినీ అలరించారు. కార్యక్రమంలో వేపాడ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, ద్వారపూడి వెంకటరమణ, అరిగిపాలం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజల సహకారంతో మహోత్సవం శోభాయ మానంగా జరిగింది.



## రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

### – నియోజకవర్గంలో ఉన్న రహదారులను విస్తరించాలని వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల




**శృంగవరపుకోట నేటి మనదేశం ప్రతినిధి ఫిబ్రవరి 24 :** శృంగ వరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని అమరా వతి లో గల ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో ఉన్న రాష్ట్ర రహదారులను విస్తరించుటకు సహకరించాలని కోరారని మరమ్మత్తులు అవసరమైన అర్హదారులకు నిధులు కేటాయించి సహకరించాలని విస్తరణ అవసరమైన ప్రధాన రహదారులను విస్తరించాలని మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రానికి నియోజకవర్గ కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారని సానుకూలంగా స్పందించడం మంత్రి నియోజకవర్గంలో ఉన్న రహదారులను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి సహకరిస్తామని తెలిపారని పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి

# నేను ఎంతకాలం ఉంటానో తెలియదు: ట్రంప్




తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్, జాన్ ఎఫ్. కెన్నడీ హత్య ఘటనలను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. శనివారం అర్ధరాత్రి సమయంలో ఓ దుండగుడు ఫ్లోరిడాలోని ట్రంప్ నివాసంలోకి ప్రవేశించాడు. అతడి చేతిలో ఆయుధంతో పాటు ఇంధనం క్యాన్ ఉన్నట్లు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు గుర్తించారు. వాటిని కిందపడేయాలని హెచ్చరించినా ఆ దుండగుడు వినకపోవడంతో భద్రతా సిబ్బంది అతడిని హతమార్చారు. కాగా.. ట్రంప్‌పై గతంలోనూ పలుమార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

## నెదర్లాండ్ ప్రధానిగా రాబ్‌జెట్టెన్ ప్రమాణం.. పిన్న వయస్కుడిగా రికార్డు



హేగ్ : నెదర్లాండ్ ప్రధానిగా రాబ్ జె[illegible] అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. డచ్ రాజకీయాల్లో అతి పిన్న వయస్కుడైన ప్రధానిగా జెట్టెన్ చరిత్ర సృష్టించారు. హౌస్‌టెన్ బాష్ ప్యాలెస్‌లో మంగళవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. శరణార్థుల విధానంపై తీవ్ర విమర్శలు ఎదురవడంతో డిక్ స్కూఫ్ నేతృత్వంలోని అతిమితవాద ప్రభుత్వం 11 నెలల క్రితం కుప్పకూలిన సంగతి తెలిసిందే. అనంతరం గతేడాది అక్టోబర్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో డెమోక్రాట్స్ (ప్రొగ్రెసివ్ లిబరల్స్ (డి66))కి చెందిన రాబ్ జెట్టెన్ అనూహ్య విజయం సాధించారు. యూరోపియన్ సహకారం మరియు ప్రగతి శీల ప్రణాళికలతో జెట్టెన్ అతిమితవాద నేత గీర్ట్ వైల్డర్స్‌ను ఓడించి అధికారంలోకి వచ్చారు. ప్రొగ్రెసివ్ లిబరల్స్ (డి66), లిబరల్ కన్జర్వేటివ్ (వివిడి), క్రిస్టియన్ డెమోక్రాట్స్ (సిడిఎ) కూటమి మద్దతుతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. డచ్ రాజకీయాల్లో తీవ్రమైన అనిశ్చితుల మధ్య జెట్టెన్ విజయం సాధించడం గమనార్హం. కొత్త నగరాలు, పట్టణాల నిర్మాణంతో దేశంలో తీవ్రమైన గృహ కొరతను పరిష్కరించనున్నట్లు జెట్టెన్ ప్రకటించారు. మానవీయ వలస అయితే 155 మంది సభ్యులు గల పార్లమెంటులో ఈ కూటమికి 66 సీట్లు మాత్రమే ఉన్నాయి. ఫలితంగా, చట్టాల కోసం ప్రతిపక్షాల మద్దతు కూడగట్టడం జెట్టెన్‌కు సవాలుగా మారనుంది. 'సహకారంతో విభేదాలను అధిగమించడం తన లక్ష్యం' అని ప్రమాణ స్వీకారం అనంతరం రాబ్ జెట్టెన్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. అలాగే స్వలింగ సంపర్కుడిగా బహిరంగంగా వెల్లడించిన దేశంలోని మొదటి నేత కూడా ఆయనే కావడం గమనార్హం.

## భారత్ ఆయిల్ కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మాకు ఎలాంటి సమాచారం లేదు



మాస్కో : ఆయిల్ కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు రష్యాకు భారత్ నుంచి ఎలాంటి సమాచారం లేదని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ మంగళవారం తెలిపింది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. అలాగే, భారత్‌తో అన్ని సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని రష్యా భావిస్తోందని పెస్కోవ్ తెలిపారు. భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని, దీని ప్రకారం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ఒక రోజు తరువాత పెస్కోవ్ ఈ విషయాన్ని తెలిపారు. అయితే రష్యాకు ఎలాంటి సమాచారం లేకపోయినా, ఆ దేశం నుంచి భారత్ చేస్తున్న చమురు కొనుగోళ్లు గణనీయంగా తగ్గినట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కప్లెర్ సమాచారం ప్రకారం ఈ ఏడాది జనవరిలో రష్యా నుంచి భారత్ చేసిన ఆయిల్ కొనుగోళ్లు ఒక మిలియన్ బ్యారెళ్లకు పడిపోయాయి. అంతకు ముందు నెలలో ఇది రెండు మిలియన్ బ్యారెళ్లకు పైగా ఉండేది. మరోవైపు కప్లెర్ సంస్థ సమాచారం ప్రకారం రష్యాకు బదులుగా ఇరాక్ నుంచి భారత్ చమురు కొనుగోళ్ళు పెరిగాయి. అలాగే, సౌదీ అరేబియా నుంచి కూడా కొనుగోళ్లుపెరిగినట్లు కప్లెర్ తెలిపింది. భారత్ తనకు అవసరమయ్యే ముడి చమురులో 88 శాతాన్ని విదేశాల నుంచే కొనుగోలు చేస్తుంది.

## బెంగాల్‌లో జ్యుడీషియల్ అధికారుల సంఖ్యను పొడిగించండి : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్ ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం సుప్రీం కోర్టు ఎక్కువమంది జ్యుడీషియల్ అధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. "భారీ వ్యాయామం"లో ప్రమాదాలను వివరిస్తూ కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుండి లేఖ అందిన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం అత్యవసరంగా సమావేశమైంది. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం (ఇసి)కి సాయం చేసేందుకు జ్యుడీషియల్ అధికారుల సంఖ్యను పెంచాలని ఆదేశించింది. ధృవీకరణ ప్రక్రియను నిర్వహించడానికి ఎంపిక చేయబడిన 294 జిల్లా మరియు అదనపు జడ్జీలు కేవ లం సముద్రంలో చుక్క మాత్రమేనని కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేఖలో పేర్కొన్నారు.

# ఇరాన్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్



టెహ్రాన్ : ఇరాన్ ఆర్మీ హెలికాప్టర్ మంగళవారం కూలిపోయింది. ఈ ఘటనలో పైలెట్, కో పైలెట్ సహా నలుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు దక్షిణంగా 330కి.మీ దూరంలో ఉన్న డోర్చే పట్టణంలో ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ప్రధాన వైమానిక స్థావరం, అణు కేంద్రం ఉన్నాయి. ఈ అణు కేంద్రంపై గతేడాది జూన్‌లో ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ హెలికాప్టర్‌ను శిక్షణ కోసం వినియోగిస్తున్నారని, శిక్షనిస్తుండగా కూరగాయల మార్కెట్‌పై కూలిపోయిందని ఇరాన్ అధికారులు తెలిపారు. ప్రమాదంలో సిబ్బందిసహా మార్కెట్‌లోని ఇద్దరు వ్యక్తులు మరణించారని అన్నారు. వారంలో ఇది రెండవ ప్రమాదం. ఇరాన్ పశ్చిమ నగరమైన హమెడాన్ సమీపంలో ఎఫ్–4 యుద్ధ విమానం కూలిపోవడంతో పైలెట్ మరణించారు.

## మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు : పాక్ మంత్రి



పాకిస్థాన్ ప్రభుత్వానికి కొన్నేళ్లుగా బలోచ్ రెబెల్స్ పంటి కింద రాయిలా మారారు. వారివద్ద అమెరికా ఆయుధాలు ఉన్నాయని పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలు చేశారు. వాటిలో నైట్ విజన్ డివైజ్‌లు, రైఫిళ్ల వంటి అధునాతన ఆయుధాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటివి తమ సైన్యం వద్ద కూడా లేవన్నారు. ఈ మేరకు ఆయన నేషనల్ అసెంబ్లీలో మాట్లాడారు. పాక్ ప్రావిన్స్ బలోచిస్థాన్ వైశాల్యం, రెబెల్స్ వద్ద ఉన్న అధునాతన ఆయుధాల కారణంగా వారితో పోరాడేందుకు పాక్ సైన్యం ఇబ్బందిపడుతోందని మంత్రి అంగీకరించారు. "వారివద్ద 2 మిలియన్ల విలువైన రైఫిల్ ఉంది. అది మనవద్ద లేదు. 4000 డాలర్లు నుంచి 5000 డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్ ఉన్నాయి. ఇలాంటి ఆయుధాలన్నీ వారికి ఎక్కడినుంచి వస్తున్నాయి..? వీటిల్లో కొన్ని అమెరికా ఆయుధాలు కూడా ఉన్నాయి. ఈ ఉగ్రవాదుల నాయకులు అఫ్గానిస్థాన్‌లో ఉన్నారు. అక్కడి నుంచే వారికి మద్దతు లభిస్తోంది. ప్రభుత్వవ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నవారితో చర్చలు జరపలేం. దాడులు ఆపకపోతే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని బలోచ్ రెబెల్స్‌ను మంత్రి హెచ్చరించారు. ఇరాన్, అఫ్గానిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బలోచిస్థాన్ కేంద్రంగా వేర్పాటువాద సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దీనిని అమెరికా ఉగ్రసంస్థగా గుర్తించింది. ఈ సంస్థ సైన్యానికి చెందిన మౌలికసదుపాయాలు, పోలీసులు, స్థానిక అధికారులపై కొన్నేళ్లుగా దాడులు చేస్తోంది. ఇటీవల బలోచిస్థాన్ ప్రావిన్సులోని వేర్వేరు ప్రాంతాల్లో రెబెల్స్ దాడులు చేశారు. దాంతో పాకిస్థాన్ కౌంటర్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఘటనల్లో 200 మంది వరకు రెబెల్స్‌తో పాటు పౌరులు, భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

### ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ.. అమెరికా యుద్ధనౌకలో

## 'టాయిలెట్ వార్'




అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఇప్పటికే భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్‌ను చుట్టుముట్టిన విషయం తెలిసిందే. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ సహా పలు యుద్ధనౌకలను ఇరాన్ దిశగా తరలించింది. అయితే యుద్ధం ప్రారంభించకముందే అమెరికా సిబ్బంది తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. విమాన వాహక నౌకలో విధులు నిర్వహిస్తోన్న 4500 సిబ్బంది 'టాయిలెట్' కష్టాలను ఎదుర్కొంటున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. నివేదికల ప్రకారం.. ఎనిమిది నెలలుగా నడి సముద్రంలో ఉన్న యుద్ధనౌకలోని మురుగునీటి వ్యవస్థలో ఇటీవల వైఫల్యం తలెత్తింది. యుద్ధనౌక నిరంతరం కదులుతున్నందున, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల అందులో ఉన్న మొత్తం 650 మరుగుదొడ్లలో చాలా వరకు పనిచేయడం లేదు. దీంతో మహిళా సిబ్బందితో పాటు పురుషులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాత్రూంను ఉపయోగించు కోవాలంటే సిబ్బంది రోజు దాదాపు 45 నిమిషాల పాటు క్యూలో నిల్చోవాల్సి వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి నౌకలోని సాంకేతిక నిపుణులు రోజుకు 19 గంటలు పనిచేస్తున్నా లాభం లేకుండా పోతోంది.




# సర్క్యులర్ ఎకానమీతో సుస్థిరాభివృద్ధి...

- చెత్త నుంచి సంపద సృష్టించడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ
- రాష్ట్రవ్యాప్తంగా 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లు
- విజయవాడలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు, రియల్ టైమ్ డ్యాష్‌బోర్డ్‌తో పరిశ్రమలకు భరోసా
- విశాఖలో జరిగిన సీఐఐ-పీసీబీ కాన్ఫరెన్స్ లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్






**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 :** రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ ద్వారా సుస్థిర అభివృద్ధిని సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, "చెత్త నుంచి సంపదను సృష్టించడమే ధ్యేయంగా ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ హిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు-సీఐఐ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో "సర్క్యులర్ ఎకానమీ ు గ్రీన్ కంపెనీస్" అనే అంశంపై మంగళవారం విశాఖపట్టణంలోని గాదిరాజు ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన ఒక్క రోజు కాన్ఫరెన్సు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సర్క్యులర్ ఎకానమీ భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థకు కీలక స్తంభంగా మారనుందని, 2050 నాటికి దేశంలో సర్క్యులర్ ఎకానమీ విలువ సుమారు 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశముందని, ఈ రంగం ద్వారా 10 మిలియన్లకు పైగా కొత్త ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే... :** దేశంలోనే తొలిసారిగా సమగ్ర సర్క్యులర్ ఎకానమీ పాలసీ, మార్గదర్శకాలను విడుదల చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదేనని పట్టాభి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సాంకేతికత ఆధారిత పరిపాలన వల్లే ఈ వినూత్న పాలసీ రూపుదిద్దుకుందని చెప్పారు. భవిష్యత్తులో సర్క్యులర్ ఎకానమీ ఒక ప్రధాన పరిశ్రమగా మారుతుందని సీఎం ముందుగానే గుర్తించారని వెల్లడించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' డాక్యుమెంట్‌లో పేర్కొన్న 10 కీలక సూత్రాల్లో "స్వచ్ఛాంధ్ర" అత్యంత ప్రాధాన్యమైనదని, ప్రజలు ఆరోగ్యంగా (ఆరోగ్యాంధ్ర) ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వం విశ్వసిస్తోందని ఉద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. అదనంగా, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తూ, డ్రై వేస్ట్‌ను ప్లాస్టిక్, గ్లాస్, కార్డ్‌బోర్డ్, ఈ-వేస్ట్ తదితర దాదాపు 10 రకాలుగా వర్గీకరించి రీసైక్లింగ్ పరిశ్రమలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.

**జంతు వ్యర్థాల ప్రాసెసింగ్‌లో ముందడుగు**

కేంద్ర ప్రభుత్వం సూచించిన 11 కేటగిరీలకు అదనంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జంతు వ్యర్థాల ప్రాసెసింగ్‌ను 12వ కేటగిరీగా చేర్చినట్లు తెలిపారు. విశాఖపట్నం, గుంటూరులో రోజుకు 100 టన్నుల సామర్థ్యం గల జంతు వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో రోజుకు 1300-1400 టన్నుల పౌల్ట్రీ వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయని, వాటిని శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు విలువైన ఉప ఉత్పత్తులను తయారు చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రీసైక్లింగ్ పరిశ్రమలకు ముడి పదార్థాల కొరత లేకుండా చేయడం లక్ష్యంగా రాబోయే కొద్ది నెలల్లో ప్రత్యేక రియల్ టైమ్ డ్యాష్‌బోర్డ్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ డ్యాష్‌బోర్డ్ ద్వారా ఏ ప్రాంతంలో ఎంత పరిమాణంలో ప్లాస్టిక్, గ్లాస్, కార్డ్‌బోర్డ్ వంటి వ్యర్థాలు అందుబాటులో ఉన్నాయో పరిశ్రమలు తెలుసుకోవచ్చన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాలే భవిష్యత్తు మార్గమని సీఎం సూచించిన దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విజయవాడలో సర్క్యులర్ ఎకానమీ, రీసైక్లింగ్‌పై ప్రత్యేక "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్", నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా శిక్షణ, పరిశోధన, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, సీఐఐ భాగస్వామ్యం వహిస్తున్నాయని తెలిపారు.

**గ్లోబల్ వార్మింగ్.. జీరో వేస్ట్ లక్ష్యం...**

ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదలకు, వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయని పట్టాభి ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను 'జీరో వేస్ట్' విధానంలో నిర్వహించేందుకు ప్రత్యేక ఎస్.ఓ.పి.లను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. "సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పారిశ్రామిక వృద్ధి.. ఈ మూడు లక్ష్యాలను సమన్వయం చేస్తూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే సర్క్యులర్ ఎకానమీ రంగంలో అగ్రగామిగా నిలపడం మా సంకల్పం" అని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్ పేర్కొన్నారు.

**కాలుష్య నియంత్రణకు**
**ఆధునిక సాంకేతికతే శాశ్వత పరిష్కారం : పి. కృష్ణయ్య**

కాలుష్య సమస్యలకు ఆధునిక సాంకేతికతే శాశ్వత పరిష్కారమని, వనరుల సంరక్షణతో పాటు వ్యర్థాల పునర్వినియోగం (రిసైక్లింగ్) ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ పి. కృష్ణయ్య పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక కంపెనీలు కాలుష్య నియంత్రణకు కొత్త సాంకేతికతలను స్వీకరిస్తున్నాయని, ఈ మార్పు ద్వారా ఆమ్లవర్షాలు వంటి పర్యావరణ సమస్యలను ఎదుర్కొనవచ్చని తెలిపారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (జూజదీ)తో అవగాహన ఒప్పందాలు (వీశీఖ) కుదుర్చుకోవడం, సమర్థవంతమైన విధానాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రం పర్యావరణ పరిరక్షణలో ముందంజలో నిలుస్తోందని చెప్పారు. రిసైక్లింగ్ విధానాలు అమలు చేయడం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (మీవీజు) ఇది స్వర్ణావకాశంగా మారుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్త సాంకేతికతల వినియోగంలో ముందుండి, వ్యర్థాలను వనరులుగా మలిచే దిశగా చర్యలు చేపడుతోందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు కూడా ఆధునిక సాంకేతికతలను వినియోగించి వ్యర్థాల నిర్వహణలో వేగాన్ని పెంచాలని సూచించారు. వ్యాపార నిర్వహణ సౌలభ్యం (ఙఖంవ శీట ణశీఱఅస్త్ర దీబంఱఅవం)ను మెరుగుపరుస్తూ, వ్యర్థాల నిర్వహణ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సమావేశంలో ఆయన అభిప్రాయపడ్డారు.

**పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కోడానికి తక్షణ చర్యలు అవసరం : జిల్లా కలెక్టర్**

పెరుగుతున్న పర్యావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సర్క్యులర్ ఎకానమీ సాయంతో తక్షణ చర్యలు అవసరమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన 'సర్క్యులర్ ఎకానమీ, గ్రీన్ కంపెనీలు' అంశంపై సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం విశాఖపట్నంలో సముద్ర మట్టం సుమారు 98 సెంటీమీటర్లు (దాదాపు 1 మీటరు) పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా గాలి నాణ్యత కూడా తీవ్ర ఆందోళనకరంగా మారుతోందని, గత డిసెంబర్ 19న నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 347గా నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. నగరంలో పేరుకుపోతున్న భవన నిర్మాణ వ్యర్థాలు (జడణ ఔఠర్వ) శాస్త్రీయంగా రీసైక్లింగ్ ఒక ఛాలెంజ్ గా మారిందన్నారు. ప్లాస్టిక్ రహిత నగర లక్ష్యంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, తక్కువ ధర ప్లాస్టిక్ కవర్ల కారణంగా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనికి ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రీన్ హైడ్రోజన్, బయోగ్యాస్ వంటి భారీ పరిశ్రమలతో పాటు, చిన్న, మధ్యస్థ పారిశ్రామికవేత్తలకు కూడా పర్యావరణ హిత రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' ఒక కీలక వేదికగా నిలుస్తుందని, గ్రీన్ ప్రాజెక్టులకు భూమి, నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించి,

రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన 'స్వర్ణాంధ్ర'ను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

సమావేశంలో భాగంగా సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ గన్నమనేని మురళీకృష్ణ, పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ (వర్చ్యువల్), సీఐఐ విజయవాడ ఛాప్టర్ పూర్వ ఛైర్మన్ వి. వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సర్క్యులర్ ఎకానమీ ప్రాధాన్యత గురించి వివరించారు. దేశ, రాష్ట్ర పురోగతి సాధనలో సర్క్యులర్ ఎకానమీ కీలక భూమిక కానుందని పేర్కొన్నారు.

## ఏప్రిల్ 20న జరగనున్న
## శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

**దేవస్థానం ఈవో జె. వెంకటరావుతో కలిసి పరిశీలించి**
**అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**





**సింహాచలం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :**చందనోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహిం చేందుకు ఆలయ అధికారులు - జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు.- జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఆలయ ఈవో జె. వెంకటరావుతో కలిసి కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులు, క్యూ లైన్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.- బారికేడింగ్‌తో సహా అన్ని సివిల్, నిర్మాణ పనులను మార్చి 31లోపు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.- సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, సంతృప్తికరంగా దర్శనం కల్పించేలా చర్యలు.- గతంలో గాలులు, వర్షాల వల్ల ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, క్యూ లైన్ల వెంబడి సాధ్యమైనంత వరకు శాశ్వత షెల్టర్లు ఏర్పాటు.- ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలి.- సాధారణ భక్తులకు ఉదయం 3 గంటల నుంచి రాత్రి 10-11 గంటల వరకు దర్శనం కల్పించేలా ప్రణాళిక.- VIP / VVIP దర్శనాలకు ఉదయం 3 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక టైమ్ స్లాట్లు కేటాయింపుకు మార్గదర్శకాలు.- ఉదయం 5 గంటలలోపు అంత రాలయ దర్శనాలు ముగించాలని ప్రాథమిక నిర్ణయం.- 300, 1000, 1500 దర్శన క్యూ లైన్లు వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభించి, రద్దీ నియంత్రణకు పటిష్ట చర్యలు. - భక్తుల రాకపోకల కోసం బస్సుల నిర్వహణ, పికప్-డ్రాప్ పాయింట్లు, పార్కింగ్ ప్రాంతాలపై స్పష్టమైన ప్లాన్ సిద్ధం చేయాలని సూచనలు.- ఆలయ ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదు - పోలీస్ సిబ్బంది, సేవా వలంటీర్లతో నిరంతర పర్యవేక్షణ.- ఈ ఏడాది సుమారు 1.20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా.- దర్శనం అనంతరం భక్తులు వేగంగా బయటకు వెళ్లేందుకు ఆగమశాస్త్రం ప్రకారం అదనపు ర్యాంపులు ఏర్పాటు.- ప్రజాప్రతినిధులతో చర్చల అనంతరం, దర్శన సమయాలపై తుది నిర్ణయాన్ని మీడియా ద్వారా అధికారికంగా ప్రకటిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమీక్ష అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి జె వెంకటరావు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభమాలింగనము తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితుల వేద ఆశీర్వచనము తదుపరి స్వామివారి ప్రసాదాలని అందజేశారు. వీరితో ఆలయం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు ఇంజనీరింగ్ అధికారులు, టూరిజం అధికారులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల విధివిధానాలను, హాజరును నిత్యం పరిశీలించండి

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**





**విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అన్ని జోన్లలో నిత్యం పారిశుద్ధ్య కార్మికుల హాజరును, విధివిధానాలను పరిశీలించాలని, పారిశుద్ధ్య పనుల పట్ల కార్మికులు అలసత్వం వహించకుండా నిత్య పర్యవేక్షణ జరపాలని ప్రజారోగ్య అధికారులను జీవీఎంసీ కమిషనర్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఈస్ట్ జోన్ 16 ఇసుకతోట, 17 వార్డులలో నేతాజీ పార్కులో వార్డు కార్యాలయం, ముడసర్లోవ లో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. కమిషనర్ ముందుగా ఈస్ట్ జోన్ 17వ వార్డులో వార్డ్ ఆఫీసును సందర్శించి పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. పలువురు పారిశుధ్య కార్మికులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నందుకు కారణాలను సహాయక వైద్యాధికారి బి.ప్రసాద్ రావు ను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో అన్ని వార్డులలో ఉదయం 6 గంటల తర్వాత విధులకు హాజరైన పారిశుధ్య కార్మికుల జాబితాను తయారుచేసి నివేదికను పంపించాలని , అందుకు తగిన చర్యలను కూడా చేపట్టాలని , పారిశుధ్య పనుల పట్ల కార్మికుల పనితీరుపై నిత్య పర్యవేక్షణ జరపాలని ఫోన్ ద్వారా ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం 16 అవార్డు ఇసుకతోట సమీపంలో టీఎమ్ఎక్స్- 20 వాహన పనితీరును పరిశీలించారు. ఎన్ని గంటలకు వాహనాలు వస్తున్నాయి, వాటి మీటర్ రీడింగు ను నిత్యం నమోదు చేసి వాహనాల పనితీరును పరిశీలించాలని వార్డు శానిటరీ కార్యదర్శి కి ఆదేశించారు. అనంతరం ముడసర్లోవ లో గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను సందర్శించి క్లాప్ వాహనాల పనితీరు వాటి నిర్వహణను గమనిస్తూ వాహనాల రాకపోకలను, డ్రైవర్ల పనితీరును నిత్యం పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.

## ప్రభుత్వ భూమి తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్

**ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు**

**అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం) ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) :** ప్రభుత్వ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్, తప్పుడు పత్రాలతో చేయించినందుకుగాను అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం లింగంపేట గ్రామం కి చెందిన లోకవరపు నూకరాజు మంగా, కొండబాబు, నారాయణమూర్తి,వరహాల బాబు,పైల సీతారామ నాగ జమీలు లను అరెస్టు చేసి రిమాండ్ కి పంపించినట్లు నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ మంగళవారం సాయంత్రం విలేకరులకు తెలియజేశారు. దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి బాపూజీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దారు చందన రేఖ, ఎంపీడీవో సత్య శ్రీనివాస్ తదితరులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక సమర్పించారు. ఈ నివేదిక ఆధారంగా సదరు సర్వేనెంబర్ 46 పంచాయితీకి చెందిన కాళీ గ్రామకంఠం అని, తప్పుడు పత్రాలతో కోటవుట్ల రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయించారని తేలింది అన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com